మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

బుధవారం 12 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

### అక్రమ ఇసుక రవాణా పై
# కఠిన చర్యలు

- ఇసుక రీచ్‌లలో ఆకస్మిక తనిఖీలు
- జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని ఇసుక రీచ్ అన్నింటిని ఆన్లైన్ చేస్తాం, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఇసుక తవ్వకాలు, ఇసుక రీచ్‌లను పరిశీలించిన జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఉప్పునుంతల మండలం మొల్గర గ్రామంలోగల ఇసుక వాగును, పెద్దాపూర్ వాగు ను, జిల్లా ఎస్పీతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఇసుక రీచ్ లను ఆన్లైన్ చేయనున్నట్లు, ఇసుక అక్రమ తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం నాడు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ జిల్లా స్థాయి ఇసుక కమిటీ సభ్యులతో కలిసి ఉప్పునుంతల మండలంలోని మొల్గర ఇసుక రీచ్‌లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, %శా%. నాగర్‌కర్నూలు జిల్లాలో ఇసుక రీచ్‌లను ఆన్లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. ఇసుక తవ్వకాలకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యవస్థను పర్యవేక్షించేందుకు ఇసుక రీచ్‌ల వద్ద పోలీస్, రెవెన్యూ అధికారులు విధుల్లో ఉంటారని వివరించారు. ఇసుక రీచ్ వద్దకు చేరుకునే వినియోగదారులు ముందుగా ఆన్లైన్‌లో నమోదు చేసుకున్న కూపన్లను సమర్పించాలి. సంబంధిత రెవెన్యూ, పోలీస్ అధికారులు కూపన్లను పరిశీలించిన తర్వాతే ఇసుక తవ్వకాలకు అనుమతి ఇస్తారని కలెక్టర్ తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అరికట్టడంలో భాగంగా ఇసుకను ఆన్లైన్ ద్వారా బుకింగ్ చేసుకొనే సదుపాయాన్ని అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. ఎన్‌టీటీ నిబంధనలకు విరుద్ధంగా యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అనుమతులు పొందిన పరిధిలోనే మాన్యువల్‌గా ఇసుక తవ్వకాలు జరగాలని మైనింగ్ శాఖ అధికారులకు సూచించారు. ఈ క్రమంలో పోలీస్, రెవెన్యూ, శాండ్ కమిటీ, ఇతర సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి

మిగతా 2లో



### గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు
# సన్నద్ధం కావాలి

**- స్టేజ్ 1 అర్.ఓ, ఏ.అర్. ఓ,స్తేజ్ 2 అర్.ఓలకు శిక్షణ తరగతుల్లో కలెక్టర్**



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిం చేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ విజయేందిర సూచించారు. మంగళ వారం కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలోహన్వాడ, గండేడ్, సి.సి.కుంట, మూసా పేట, కోయిల్ కొండ, నవాబ్ పేట, కౌకుంట్ల, మహమ్మదా బాద్ మండలంలకు సంబంధించి గ్రామ పంచాయతీ ఎన్నికలకు నియమించిన స్టేజ్ 1 అర్.ఓ, ఏ.అర్. ఓ,స్తేజ్ 2 అర్.ఓ లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్. జారీ చేసిన నిబంధనలు, హ్యాండ్ బుక్ లు అనుసరించి ఎన్నికలు నిర్వహణ చేయాలని అన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటన అనుసరిస్తూ నోటిఫికేషన్ జారీ, నామినేషన్ ప్రక్రియ నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,డి.పి.అర్ పార్థ సారథి,సి.ఎం.ఓ బాలు యాదవ్ పాల్గొన్నారు.

## నేడు కల్వకుర్తిలో మంత్రుల పర్యటన





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి లో పర్యటిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఒక ప్రకటనల తెలిపారు. మధ్యాహ్నం 2గంటలకు మార్చాల గ్రామంలో బీటి రోడ్డు ప్రారంభోత్సవం, 3గంటలకు మున్సిపాలిటీలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు తెలిపారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** దామరగిద్ద మండల కేంద్రంలోనీ రైతు వేధికలో మంగళవారం సాయంత్రం 5 గంటలకు నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది. ముబారక్ చెకులను పంపిణీ చేశారు కార్యక్రమంలో మండల తహల్దర్ దయాకర్ రెడ్డి అయ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఇల్లు లేని ప్రతి ఒక్కరికి
# పక్కా ఇల్లు నిర్మాణమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- వేసవిలో ఏ ఒక్క గ్రామంలో కూడా తాగునీటి సమస్య ఏర్పడవద్దు
- మిషన్ భగీరథ అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలి - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- ఖిల్లాగణపురం మండలంలో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి భూమి పూజలు



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ పక్కా ఇల్లు నిర్మాణమే లక్ష్యంగా ముందుకెళుతుందని గ్రామాలను సమగ్రంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ముందున్న కర్తవ్యమని రాబోయే వేసవిలో నియోజకవర్గంలోని ఏ గ్రామంలో కూడా తాగునీటి సమస్య రాకుండా మిషన్ భగీరథ. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఖిల్లా ఘనపురం మండలంలో మంగళవారం పర్యటించిన ఆయన సిసి రోడ్ల నిర్మాణాలకు, డ్రైనేజీల నిర్మాణాలకు, %దీ% రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు, భూమి పూజలు చేపట్టారు మానాజీపేట గ్రామంలో మానాజి పేట గ్రామం నుంచి ఉప్పరపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు నిర్మాణానికి %జ==% నిధుల నుంచి మంజూరైన రెండు కోట్ల రూపాయల పనులకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు మానాజి పేట గ్రామం నుంచి శాపూర్ గ్రామానికి %జ==% నిధుల నుంచి 1 కోటి యాభై లక్షలతో బీటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మానజిపేట గ్రామంలోని %బాజ% కాలనీలో %ఎతీతీ ఎఝూ, ఎస్త్రఅతీవస్త్రం% నిధుల నుంచి20 లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణానికి డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు మల్కాపురం గ్రామంలో %ఎతీతీ, ఎఝూ% నిధుల నుంచి 7,50,000 రూపాయల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణానికి డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు షాపూర్ గ్రామంలో %ఎతీతీ, ఎఝూ% 45 లక్షల వ్యయంతో నిర్మించే డ్రైనేజీల నిర్మాణానికి సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు పర్వతాపురం గ్రామంలో %ఎతీతీ, ఎఝూ% నిధులు 10 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డుకు డ్రైనేజీల

మిగతా 2లో

## అక్రమ ఇసుక రవాణా పై కఠిన చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

కఠినంగా తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఇసుక లభ్యతపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమ, ఇసుక రవాణా జరిగితే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారి మీద అక్రమ మైనింగ్ ఆక్ట్ కింద మరియు గవర్నమెంట్ ప్రాపర్టీ తేఫ్ట్, గవర్నమెంట్ ప్రాపర్టీ ధ్వంసం కింద కేసులు నమోదు చేసి, వారి యొక్క జెసిబిలను మరియు ట్రాక్టర్లను సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని తెలిపారు. సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండేలా ఇసుకను ఆన్లైన్ ద్వారా పొందే విధానాన్ని మరింత మెరుగుపరచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ చర్యల వల్ల ప్రజలకు అవినీతి రహితంగా, సరళంగా ఇసుక అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట డి.ఎస్.పి శ్రీనివాసులు ఉప్పునుంతల తహసిల్దార్ ప్రమీల, ఆర్ ఐ సుజాత, రెవిన్యూ పోలీస్ అధికారులు తదితరులు ఉన్నారు.

## కార్మికుల జీతాలు ఇవ్వండి

### - మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్

### - మున్సిపల్ కార్మికుల ఆందోళన



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలో పనిచేసే కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ సిబ్బందికి ప్రతినెలా ఒకటో తేదీని వేతనాలు ఇవ్వాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం ) జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటేష్ డిమాండ్ చేశారు. వేతనాల ఆలస్యాన్ని నిరసిస్తూ స్థానిక బాదేపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ దగ్గర కార్మికులు మంగళవారం ఆందోళన నిర్వహించారు. సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు, మహేష్, ఉపాధ్యక్షులు కేశవులు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కృష్ణ, మాట్లాడుతూ జడ్ చర్ల మున్సిపాలిటీలోని అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఈ నెల 11తారీకు వరకు కూడా జనవరి జీతం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 220మంది కార్మికులు వేతనాల కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రతినెల 1వ తేదిన జీతాలు ఇవ్వాలని ప్రభుత్వం సర్కులర్ ఇచ్చినప్పటికి అమలు జరగడంలేదని, వివరణ కోరితే ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటున్న పరిస్థితి అధికారుల్లో నెలకొందని వాపోయారు. చాలీచాలని వేతనాలతో సేవలందిస్తున్న తమకు అన్యాయం చేయడం తగదని, ఇదే పరిస్థితి అధికారులకు వస్తే ఇలాగే చూస్తూ ఊరుకుంటారా అని ప్రశ్నించారు. తక్షణమే స్పందించి వేతనాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు చంద్రమౌళి, బాలస్వామి, గిద్ద శంకర్, విద్యాసాగర్, యాదమ్మ, కొండమ్మ, రమేష్, యాదయ్య లక్ష్మమ్మ, వెంకటమ్మ, 50 మంది కార్మికులు పాల్గొన్నారు.

## హక్కులను అన్ని వర్గాల వారు వినియోగించుకోవాలి : సునీత జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** రాజ్యాంగం కల్పించిన హక్కులను అన్ని వర్గాల వారు వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి %వీ.=% సునీత అన్నారు వనపర్తి పట్టణంలోని బుడగ జంగాల కాలనీలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో కాలనీవాసులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యి మాట్లాడారు తల్లిదండ్రులు పిల్లలకు మంచి గురువులుగా మారి భవిష్యత్తుకు మార్గదర్శకులు కావాలని సూచించారు అదేవిధంగా ఆడపిల్లలను బాల్యవివాహాలకు దూరంగా ఉంచాలని లింగ బేధాలకు అతీతంగా అందరికీ సమాన అవకాశాలను కల్పించాలని అదేవిధంగా బాల కార్మికుల చట్టాల గురించి కాలనీ వాసులకు తెలియజేశారు మరియు చట్టాలపై అవగాహన పెంచుకొని జీవితంలో ఎదురయ్యే అన్ని సమస్యలను పరిష్కరించుకోవాలి అని సూచించారు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జిల్లా కార్యదర్శి గారు మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అందించే ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలి అని సూచిస్తూ న్యాయపరమైన సలహాల కోసం ఉచిత ఫోన్ నెంబర్ 15100 కు ఫోన్ చేసి న్యాయ సలహాలు పొంది న్యాయపరమైన సమస్యల నుండి విముక్తి కావాలని సూచించారు కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి వి రజని మరియు చీఫ్ %ూూణజూ% ఉత్తరయ్య, సఖి లీగల్ కౌన్సిలర్ డి కృష్ణయ్య వనపర్తి రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ బాలయ్య పాల్గొన్నారు.

# మేధావి వర్గం ఎస్సీ రిజర్వేషన్‌లను స్వాగతిస్తున్నాయి

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి - మీ పోరాటానికి తగిన ఫలితం లభించింది

### - మల్టీనేషనల్ కంపెనీలు స్థాపించే స్థాయికి మన బిడ్డలు ఎదగాలి





**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** మేధావి వర్గం ఎస్సీ రిజర్వేషన్ లను స్వాగతిస్తున్నాయి అని, మీరు చేసిన 30 యేండ్ల పోరాటాల ద్వారానే ఎస్సీ వర్గీకరణ సాధ్యం అయిందని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలైన సందర్భంగా ముఖ్యమంత్రి కి , ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసే కార్యక్రమాన్ని పట్టణం లోని టి ఎన్జీవో భవన్ లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇది మీరు చేసిన పోరాట ఫలితమే అని, సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ లోబడి చట్ట సభల్లో నిర్ణయం తీసుకోవడం జరిగిందని భవిష్యత్తు లో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా మీ రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా మేము నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. అసలైన పోరాటం మన ముందుందని, ప్రపంచం తో పోటీపడే విధంగా మన పిల్లలను చదివించాలని, రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పించుకోవడం కోసం మనం పోరాటాలు చేయాలని ఆయన చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాలు కేవలం 3 నుంచి 5% మాత్రమే ఉండే అవకాశం ఉంటుందని కానీ ఎక్కువ అవకాశాలు మన పిల్లలకు ప్రైవేటు రంగంలో ఉంటాయని, కానీ ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు ఉండవు కాబట్టి అందరికంటే మెరుగ్గా మన పిల్లలు రాణించాలంటే వారికి మంచి చదువులు అందించాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించడం ముఖ్యం కాదని, పదిమందికి ఉద్యోగాలు ఇచ్చే స్థితిలోకి మన బిడ్డలు ఎదగాలనే విధంగా వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపాలని, ఆకాశమే హద్దుగా వారు ఎదిగి మల్టీనేషనల్ కంపెనీలు స్థాపించే స్థాయికి మన బిడ్డలు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఎన్నో బ్యాంకులు ఇప్పుడు కంపెనీలు స్థాపించేందుకు రుణాలు ఇస్తున్నాయి. ఆ అవకాశాన్ని అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యా సంస్థల లలో చదువుతున్న ఎంతో మంది మన బిడ్డలు ఇంజనీర్ లుగా , డాక్టర్ లుగా, సైంటిస్ట్ లుగా ఎదుగుతున్నారని అలాంటి వారి డాటా తీసుకుని, వారిని ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ప్రతి జిల్లా కేంద్రంలో కొన్ని వేల మందికి నైపుణ్య శిక్షణ ఇప్పించేందుకు ప్రభుత్వం నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ని నిర్వాహకులు గజ మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిడమర్తి రవి, రాయకంటి రాందాస్, దండు దేవన్న, యం.ప్రవీణ్, పరమేశ్వర్, గోపాల్, జయశంకర్, బొర్ర సురేష్, శంకర్, పెద్ద యాదన్న తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్ మొదటి సెషన్ పరీక్ష ఫలితాలలో వాగ్దేవి ప్రభంజనం




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు జనవరి 22వ తేదీ నుండి 29 వ తేదీ వరకు నిర్వహించిన జేఈఈ మెయిన్ పరీక్ష ఫలితాలలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు .ఈ ఫలితాలలో రేవంత్ రెడ్డి 97.27 పర్సంటైల్. నవనీత్ గౌడ్ 90 పర్సంటైల్ సాధించారు .వీరితోపాటు నవీన్, అశ్విని, రామ్ చరణ్, జునేత్, ఓంకార్, ఆర్తి , సురేష్ నాయక్ ,కస్తూరి, శివ, ప్రభాస్, గోవింద్ విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్ సాధించి అడ్వాన్స్ కు ఎంపికైనారు .మంగళవారం వీరిని కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు .ఈ సందర్భంగా విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ,ఇంటర్మీడియట్ చదువుతూ ఇంటర్ తో పాటు జేఈఈ జాతీయస్థాయి పరీక్షల్లో కూడా రాణించడం చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు ఇదేవిధంగా కష్టపడుతూ ఏప్రిల్ నెలలో జరిగే రెండవ విడతలో కూడా అత్యుత్తమ పర్సంటైల్ సాధించి తల్లిదండ్రులకు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు .ఈ కార్యక్రమంలో ఐఐటి నీట్ అకాడమీ ఇన్చార్జ్ పావని రెడ్డి, ప్రిన్సిపాల్ గీతాదేవి, అధ్యాపకులు రాఘవేంద్రరావు, షాకీర్, యాకూబ్, సందీప్, గోవింద రాజులు ,రామ్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పక్కా ఇల్లు నిర్మాణమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)





నిర్మాణానికి శంకుస్థాపన చేశారు మామిడి మాడ గ్రామంలో %ఎతీతీ, ంఎజూ, ఎస్త్రఅతీవస్త్రం% నిధులు 20 లక్షల వ్యయంతో నిర్మించే డ్రైనేజీలకు సిసి రోడ్లకు భూమి పూజ చేశారు సల్కేలాపురం గ్రామం నుంచి నాగర్ కర్నూల్ శివారు గౌరారం వెళ్లే బీటి రోడ్డు నిర్మాణానికి 2 కోట్ల 25 లక్షలతో నాగర్కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడు మేఘారెడ్డి గారు శంకుస్థాపన చేశారు %జ==% నిధులు రెండు కోట్లతో సల్కేలాపురం నుంచి చేగుట్ట %దీ% రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు సల్కేలాపురం గ్రామంలో %ఎతీతీ ంఎజూ% నిధులు పదిహేను లక్షలతో నిర్మించే డ్రైనేజీ నిర్మాణ లకు శంకుస్థాపనలు చేశారు అప్పారెడ్డి పల్లి గ్రామంలో పి డబ్ల్యూ డి రోడ్డు నుంచి అప్పారెడ్డిపల్లి గ్రామం వరకు బీటి రోడ్డు నిర్మాణానికి %ఎతీతీ% నిధులు 85 లక్షల వ్యయంతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశారు అప్పారెడ్డిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో డ్రైనేజీలు, సిసి రోడ్ల నిర్మాణానికి %ఎతీతీ ంఎజూ, ఎస్త్రఅతీవస్త్రం% నిధులు 15 లక్షలతో చేపట్టే పనులను ప్రారంభించారు మల్కుమియన్ పల్లి గ్రామంలో %జదీఖీ% నిధులు 5 లక్షలతో నిర్మించే మహిళా సంఘ భవన నిర్మాణానికి, %జ== ాజూ% నిధులు 10 లక్షలతో చేపట్టే డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు అల్లమాయపల్లి గ్రామంలో %జ== ాజూ% నిధులు 10 లక్షలతో చేపట్టే డ్రైనేజీల నిర్మాణానికి, %ూఔణ% అల్లమాయపల్లి గ్రామం వరకు %దీ% రోడ్డు నిర్మాణానికి %వీ==% నిధుల నుంచి 65 లక్షలతో చేపట్టే పనులను ప్రారంభించారు. తిరుమలాయపల్లి గ్రామంలో డ్రైనేజీలు సిసి రోడ్ల నిర్మాణానికి %ఎతీతీ, ంఎజూ, ఎస్త్రఅతీవస్త్రం% నిధులు 10 లక్షల 50 వేల వ్యయంతో చేపట్టిన పనులకు శంకుస్థాపనలు చేశారు వెంకటంపల్లి నుంచి మొగుళ్ళకుంట తండా వరకు %ర్ ంఒట% నిధుల ద్వారా మంజూరైన 1 కోటి 10లక్షలతో నిర్మించే బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల %దీ=ూ% పాలనలో గ్రామీణ రహదారులు, ఎస్సీ కాలనీల అభివృద్ధిని ఏ కోశానా పట్టించుకోలేదని, నేడు ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాలలోని ఎస్సీ కాలనీలా అభివృద్ధి జరుగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో రెడ్డి, సాయి చరణ్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, వెంకట్రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నవీన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మానాజీపేట మాజీ సర్పంచ్ సతీష్, క్యామా రాజు, ఆగారం, ప్రకాష్, లక్ష్మారెడ్డి, రవి నాయక్, దామోదర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, రాములు నాయక్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలన జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వరాజ్యలక్ష్మి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండలకేంద్రంలో నూతనంగా రూ.కోటి 56 లక్షలతో నిర్మిస్తున్న నూతన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వరాజ్యలక్ష్మి సందర్శించి పరిశీలించారు. నూతన భవనం త్వరలోనే అందుబాటులోకి వస్తుందని, రోగులకు మెరుగయిన వైద్య సౌకర్యాలు అందించేందుకు ఇది ఉపయోగపడుతుందని అన్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల విజయవంతానికి వైద్యసిబ్బంది నిరంతరం కృషిచేయాలని, సమన్వయంతో పనిచేయాలని జిల్లా వైద్యాధికారి సూచించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సంధ్యా రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## సిబిఎం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** పట్టణంలో ప్రభుత్వ బాలురు మరియు బాలికల జూనియర్ కళాశాలలో సి.బి.ఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ ఆధ్వర్యంలో వేసవి వార్షిక సంవత్సరంలో విద్యార్థులు, విద్యార్థినిలకు, పరీక్షలు దృష్టిలో పెట్టుకొని పేద విద్యార్థిని, విద్యార్థులకు,ఉచిత మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిత్యం కొనసాగుతుంది. విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో మంచి జ్ఞానం సాధించి అత్యధిక మార్కులతో ప్రభుత్వ కళాశాలకు విద్యార్థులు మంచి పేరు నిలబెట్టి ఉన్నత స్థానంలో ఉండాలని డాక్టర్ అనురాధ విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సిబిఎం ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి,జడ్పిటిసి పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ఈ స్థానిక సంస్థల సమరం కోసం అధికారుల ఏర్పాట్లలో భాగంగా,మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఏర్పాటు చేసే పోలింగ్ కేంద్రాల జాబితాను మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమాచార బోర్డులో సందర్శకుల పరిశీలన కోసం పొందుపరిచారు.మండలంలోని గ్రామాల వారీగా ఉన్న ఈ జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల11వ,తేదీ నుండి13వ,తేదీ వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తమ అభిప్రాయాలను తెలపవచ్చని ఎంపీడీవో జయరాం నాయక్ పేర్కొన్నారు.

## రైతు ఖాతాలో వెంటనే బోనస్ జామ చేయాలి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సన్నరకం పండించిన రైతుల ఖాతాలో వెంటనే బోనస్ జమ చేయాలని భీ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సన్నారకం పండించిన రైతులకు బోనస్ అందిస్తామని చెప్పి ఇంతవరకు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయలేదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఆయన కోరారు.

## జెకె ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టిరోడ్డు



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎన్.ఎస్ కాలనీ వాసుల కోరిక మేరకు, జెకె ట్రస్ట్ ఆధ్వర్యంలో,నవాబుపేట్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మట్టి రోడ్డు(మొరంతో)వేయడం జరిగింది.ఈకార్యక్రమంలో జెకె ట్రస్ట్ డైరెక్టర్, నవాబుపేట్ మండల వ్యాపార సంఘం అధ్యక్షులు సుధాకర్ చారి, నవాబుపేట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ పుట్టి ఆంజనేయులు,కమిటీ వైస్ చైర్మన్ టెంకర నిరంజన్, కమిటీ డైరెక్టర్ పుట్టి మహేష్, బిఆర్ఎస్ మండల నాయకులు బంక నరసింహులు, శేఖర్ రెడ్డి, నాగలింగం, మల్లెపాగ నరేష్ పాల్గొన్నారు.

# హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పతనం తప్పదు

### - బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు




**లింగాల, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో ఎండగడుతూ రాబోయే స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ శ్రేణులు సన్నద్ధం కావాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం రాయవరం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్డగోలు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. రైతే రాజు లక్ష్యంతో రైతులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పంట పెట్టుబడి కింద గత కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు రెండు పంటలకు కలిపి ఏడాదికి 10 వేలు ఇస్తే తాము రైతు భరోసా పేరిట 15వేలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పి అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టరని, యాసంగి పంటకు ఇప్పటివరకు రైతు భరోసా చాలామంది రైతులకు ఇవ్వలేదని అన్నారు. అదేవిధంగా రెండు లక్షల రుణమాఫీ డబ్బులు చాలామందికి అందలేదని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా అధికారులను కాంగ్రెస్ నేతలను గ్రామాలలో నిలదీయాలని బీఆర్ఎస్ కార్యకర్తలను సూచించారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని అన్నారు. ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బిఆర్ఎస్ పార్టీ ప్రజల గొంతుకగా నిలిచి పోరాడుతు బిఆర్ఎస్ ప్రతి కార్యకర్తకు,నాయకులకు అండగా నిలుస్తుందని ఎవరు అధైర్య పడొద్దు అని భరోసా కల్పించారు. పార్టీకి వెన్నెముక లాంటి కార్యకర్తలను యువతతే బిఆర్ఎస్ పార్టీ బలమని అన్నారు. అందరూ ఏకతాటిపై నిలబడి బిఆర్ఎస్ పూర్వ వైభవం కోసం కృషి చేయాలని కోరారు. తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చుతూ తెలంగాణ ఉద్యమం ద్వారా స్వరాష్ట్రాన్ని సాధించి పెట్టిన కేసీఆర్ గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో పేదరిక నిర్మూలన కోసం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి పల్లెల్లో గడప గడపకు తిరుగుతూ వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు కేటి తిరుపతయ్య, సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, కోనేటి తిరుపతయ్య,నాగేశ్వరరావు నిర్వాహకులు శ్రీనివాస్ యాదవ్, సేవ్య నాయక్, శివయ్య, తిరుపతయ్య, గోబ్రియా, జగపతి, చందు నాయక్ ,మదిలేటి, బాలరాజు, శివకృష్ణ, నరేందర్, శంకర్, శివానంద్, అంజి ,బాలకృష్ణ హాతీరాం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు

### - పట్టించుకోని విద్యుత్ అధికారులు - ట్రాన్స్ ఫార్మర్‌కు రక్షణ ఏర్పాటు చేయాలి మహా ప్రభో



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని మేకల సొంపల్లి గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు విద్యుత్ అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. ట్రాన్స్ ఫార్మర్లు చుట్టూ పిచ్చి మొక్కలు, ఇతర మొక్కలు తీగలు ఏపుగా అల్లుకున్నాయి. ప్రజలు, కాలనీవాసులు వివిధ పనుల నిమిత్తం ట్రాన్స్ ఫార్మర్ల పక్కనే రాకపోకలు సాగిస్తున్నారు. మొక్కలకు విద్యుత్ సరఫరా అయ్యే చిన్నపిల్లలకు,పశువులకు ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని గ్రామ ప్రజలు తెలిపారు.ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ కంప చెట్లను తొలగించాలని గ్రామ ప్రజలు విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా విద్యుత్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ నుండి నిప్పులు వచ్చాయంటూ స్థానికులు విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు.ట్రాన్స్ ఫార్మర్ కు రక్షణ ఏర్పాటు చేయాల్సి ఉన్న సంబంధిత అధికారులు ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు.రోడ్డుకు ఫీట్ దూరంలో కూడా లేకపోవడంతో ఏదైనా వాహనంతో వస్తే అంతే సంగతి, దీంతో ట్రాన్స్ ఫార్మర్లకు పక్కన ఇండ్ల ప్రజలు భయందోళనాలకు గురవుతున్నారు. పక్కనే ఉన్న రోడ్డు గుండా నిత్యం రైతులు, చిన్నపిల్లలు రాకపోకలు సాగిస్తుంటారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఇళ్ల మధ్యనే ఉంది. దీనితో రోడు గుండా వెళ్లాలనుకునే వారికి ఎప్పుడు ఏమి జరుగుతుందోనని కాలనీవాసులు భయందోళనలు వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారుల స్పందించి ట్రాన్స్ ఫార్మర్లకు రక్షణ కవచాలు ఏర్పాటు చేయాలి, లేదా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల ను వేరే చోటికి మార్చాలని గ్రామ ప్రజలు విద్యుత్ అధికారులకు తెలియజేశారు. విద్యుత్ అధికారులు ఇప్పటికైనా స్పందించి ట్రాన్స్ ఫార్మర్ కు చుట్టూ కంచె వేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బిఆర్ఎస్ నేతల్లారా.. కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎమ్మెల్యే మేఘా రెడ్డి జోలికి వస్తే ఖబర్దార్...

### - విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చేరిగిన కాంగ్రెస్ నాయకులు



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** గత 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణ ను ఇస్తే అప్పుల పాలు చేశాడని పెద్దమందడి కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం వెల్టూరు గ్రామంలో బీఆర్ఎస్ నేతలు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే మేగా రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు ఆరోపణలు చేయడంపై కౌంటర్‌గా మంగళవారం వెల్టూరులో కాంగ్రెస్ నేతలు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని పాలించడం చేతకాక అప్పుల కుప్పగా మార్చింది కాక గత ఏడాది క్రితం ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని బీఆర్ఎస్ నేతల్లారా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే మెగా రెడ్డి జోలికి వస్తే ఖబడ్దార్ అంటూ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.. ఈ సందర్భంగా వనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామకృష్ణ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు డిఎస్ మహేష్ మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్ పెద్దమందడి మాజీ సర్పంచ్ వెంకటస్వామి అమ్మపల్లి బాలు. దొడ గుంటపల్లి వెంకటేశ్వర్ రెడ్డి గట్టు యాదవ్ తదితరులు విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ.. దేశానికి కాబోయే భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ తన పాదయాత్రలో భాగంగా తెలంగాణకు వచ్చిన సందర్భంలో బీసీ కులగనన చేస్తామని బీసీలకు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కులగనాన చేయడం జరిగిందని 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు ఇచ్చే విధంగా కుల గణన చేయడం జరిగిందన్నారు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలె స్థానిక ఎన్నికల్లో కూడా రిపీట్ కాబోతున్నాయని స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఎంపిటిసి సర్పంచు జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి మరోసారి బీఆర్ఎస్ కు చుక్కలు చూపిస్తామని వారు ఎద్దేవా చేశారు. ప్రజా పాలనలో గడీల గేట్లు బద్దలు కొట్టి సామాన్యులకు ప్రజాపాలన దగ్గరకు చేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనని వారు అన్నారు ఎస్సీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకుందన్నారు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ లో భాగంగా చేపట్టిన ప్రాజెక్టు పనులకు గత కాంగ్రెస్ ప్రభుత్వం లోనే 90 శాతం పనులు పూర్తి చేయగా అనంతరం ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వం 10% పనులు చేసి కాలువలకు గండ్లు కొట్టి చెరువులకు నీరు తీసుకువచ్చినంత మాత్రాన తామే సాగునీరు ఇచ్చామని గొప్పలు చెప్పుకోవడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పగలు రాత్రి అని తేడా లేకుండా పెద్దమందడి ఎంపీపీ గా ఉన్న మెగా రెడ్డి రైతులకు సాగునీరు ఇవ్వాలి అన్న దృఢ సంకల్పంతో పెద్దమందడి బ్రాంచ్ కెనాల్ ద్వారా సాగునీరు తీసుకువస్తే మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తానే సాగునీరు తెచ్చినట్లుగా నీళ్ల నిరంజన్ రెడ్డి అంటూ గొప్పలు చెప్పుకున్న విషయాన్ని వారు గుర్తు చేశారు. పెద్దమందడి ఖిల్లా గణపురం మండలాలకు సాగునీరు తెచ్చిన ఘనత ఎవరిదో నియోజకవర్గ ప్రజలకు తెలుసని వారు అన్నారు. దళితులను మోసం చేసిన చరిత్ర కెసిఆర్ దేనని దళిత ముఖ్యమంత్రి దళితులకు మూడు ఎకరాల భూమి అంటూ వారిని నట్టేట ముంచారని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు.. అధికారం కోల్పోవడంతో బీఆర్ఎస్ నేతలు ఉపాధి కోల్పోయారని ఎమ్మార్వో ఆఫీసులో పోలీస్ స్టేషన్లో పైరవీలు చేసి పబ్బం గడుపుకుని నాయకులు నీతి నిజాయితీగా ప్రజల కోసం పనిచేసే ఎమ్మెల్యే మెగా రెడ్డిని విమర్శించడం సిగ్గుచేటని కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.. వేసవిలో ఏ ఒక్క గ్రామంలో కూడా తాగునీటి సమస్య ఏర్పడకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామని ఇప్పటికే నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో ఎమ్మెల్యే సొంత డబ్బులతో బోర్లు వేయించారని కాంగ్రెస్ నేతలు గుర్తు చేశారు. యాసంగిలో ఒక్క ఎకరా కూడా ఎండనివ్వమని గో విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచులు ఆర్ చిన్న శ్రీనివాసరెడ్డి శాఖ వెంకటయ్య రమేష్ యాదవ్ రాధాకృష్ణ తిరుపతిరెడ్డి చింతకాయల వెంకటేష్ కాంగ్రెస్ నేతలు ఆంజనేయులు సుదర్శన్ రెడ్డి టైలర్ రవి బుచ్చన్న అగ్గి రాముడు వివేక్ సాగర్ వెంకటయ్య కరుణాకర్ డీలర్ శ్రీను రెడ్డి బాబు రెడ్డి అంజి ఉన్నారు.

## ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఉమెన్స్ వాలీబాల్ పోటీలకు ఎన్. గీత



**మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ మేజర్‌న్యూస్:** నేటి నుండి 20వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రం చెన్నైలో జరిగే జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ మహిళల వాలీబాల్ పోటీలకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయరాలుగా వీధులు నిర్వహిస్తున్న ఎన్. గీత తనలోన నైపుణ్యాలను కనబరిచి తెలంగాణ రాష్ట్ర ఎస్సై సివిల్స్ మహిళల జట్టుకు ఎంపికైన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. అదేవిధంగా జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం సభ్యులు జగన్ మోహన్ గౌడ్, వేణు, దుమార్ల నిరంజన్, శారద బాయి, ముస్తఫా, నిరంజన్ రావు, వ్యాయామ ఉపాధ్యాయ బృందం ఆమెను అభినందిస్తూ నూతన క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచినట్లు పేర్కొన్నారు.

## ఇంటర్నెట్ వినియోగంపై అవగాహన



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్:** ఎంవిఎస్ ప్రభుత్వ కళాశాలలో ఎంవిఎస్ కళాశాల, ఎన్‌ఈసి మహబూబ్‌నగర్ సంయుక్తంగా "సేఫర్ ఇంటర్నెట్ డే" అనే శీర్షికతో మంగళవారం వర్క్‌షాప్ నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా సమాచార అధికారి అభయ్ పాల్గొని, ఇంటర్నెట్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వివిధ పరిస్థితులు మరియు ఉత్తమ పద్ధతులు గురించి స్నాతక విద్యార్థులకు వివరించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. పద్మావతి అధ్యక్షత వహించారు. డాక్టర్ శంభుశివరావు బరగడ, డాక్టర్ సుభాషిణి, డాక్టర్ నర్సింలు, డాక్టర్ అరీఫ్ మరియు ఇతరులు ఈ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు.విద్యార్థులు ఇలాంటి ఉపయోగకరమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు సానుకూల స్పందన వ్యక్తం చేశారు.

## స్టడీ చైర్స్ మరియు ప్యాడ్స్‌ను బహుమతిగా ఇచ్చిన పోలీస్ ప్రసన్న కుమార్ రెడ్డి





**పెద్దమందడి మేజర్ న్యూస్ :** రైజింగ్ హాండ్స్ సొసైటీ టీమ్ వారు ప్రసన్న కుమార్ రెడ్డి ని కలిసి మా కాలనీ యువతకోసం చదువుకో వడానికి స్టడీ చైర్స్ ను అందించాల్సిందిగా కోరగా వెంటనే స్పందించి సొసైటీకి పన్నెండు స్టడీ చైర్స్ %డ% ప్యాడ్స్ అందించడం జరిగింది. యువత అన్ని రంగాల్లో రానించాలని పైస్థాయి చదువులు చదివి తల్లితండ్రులకు మంచిపేరు తీసుకురావాలని, యువత చెడు అలవాట్లు దూరంగా ఉండి భవిష్యత్తులో మంచిస్థాయిలో ఉండాలని యువతకు సందేశాన్ని ఇచ్చారు. రైజింగ్ హాండ్స్ సొసైటీ టీమ్ తరుపున పోలీస్ ప్రసన్న కుమార్ రెడ్డి %గూజూ% కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.

## బేటి బచావో బేటి పడావో మహిళా సాధికారత కేంద్రంఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**మదనాపురం మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి, సలోమిలు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని మహిళా సాధికారత కేంద్రం మంగళవారం రోజు జిల్లా పరిషత్ హై స్కూల్ మదనాపురం యందు భేటీ బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ వాణి సలోమీలు మాట్లాడుతూ విద్యార్థులకు ఫోక్సు చట్టం 2012 సైబర్ క్రైమ్స్ విద్యార్థులకు చదువు యొక్క ప్రాముఖ్యత నైతిక విలువలు బాధ్యతలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి మరియు సుదర్శన్ రావు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 100 కుర్చీలను వితరణ

### - సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డా. చిక్కుడు అనురాధ

### - ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సౌకర్యం కల్పించడమే లక్ష్యం : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రోగుల సౌకర్యం కొరకై 100 కుర్చీలను సిబిఎం ట్రస్ట్ చైర్పర్సన్ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సత్యమని డాక్టర్ అనురాధ ప్రభుత్వ ఆసుపత్రికి వితరణ చేశార. సిపిఎం ట్రస్ట్ ద్వారా వితరణ చేసిన కుర్చీలను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట ఏరియా హాస్పిటల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే మా ప్రథమ లక్ష్యం నల్లమల్ల ప్రజలకు వైద్యం అందించాలనే సంకల్పంతో గత రెండు సార్లు అచ్చంపేట ఏరియా హాస్పిటల్ లో మెగా సర్జికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందని నల్లమల సుదూర ప్రాంతాల నుండి వచ్చేటటువంటి రోగులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జబ్బులకు ఇక్కడ నయం అయ్యే విధంగా ఉచిత ఆపరేషన్లు, చికిత్స, మొదలైనవి ఈ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో సమకూర్చడమైనదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మరియు మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు మరియు ఎంపీ మల్లు రవి గార్ల సహకారంతో అచ్చంపేట ఏరియా హాస్పిటల్ లో మరికొద్ది రోజుల్లోనే వైద్యులను ,పారామెడికల్, స్టాఫ్ నర్స్ సిబ్బంది, ఇన్ఫ్రాస్ట్రక్చర్ మొదలగునవి ఏర్పాటు చేయడం జరుగుతుందని, పేద ప్రజల సంక్షేమం కోసమే నిరంతరం పనిచేస్తున్నాం అని అన్నారు నల్లమల ప్రాంతం నుండి ఎవరు కూడా విద్య వైద్యం పరంగా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే ఈ ప్రాంతానికి విద్యాపరంగా, వైద్యం పరంగా, అన్ని రకాల మౌలిక వసతులను సమకూర్చున్నామని,గత రెండు రోజుల నుండి కొనసాగుతున్న మెగా సర్జికల్ క్యాంపు ఈరోజు మరియు మొన్నటితో కలిపి 150 సర్జరీలను విజయవంతంగా పూర్తి చేయడమైనదని,. పేర్లు నమోదు చేసుకున్న ప్రతి ఒకరికి కూడా విడుదలవారీగా ఈ యొక్క ఉచిత మెగా సర్జికల్ క్యాంపులో శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని,ప్రజలందరూ కూడా ఈ యొక్క అవకాశాన్ని ఉపయోగించుకోగలరని కోరారు. అచ్చంపేట నియోజకవర్గం కాకుండా ఇతర సుదూర ప్రాంతాల నుండి కూడా రోగులు వస్తున్నారని వారికి కూడా అచ్చంపేట ఏరియా హాస్పిటల్ లో ఆపరేషన్లు చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో హాస్పిటల్స్ సూపర్డెంట్ డాక్టర్ ప్రభు, డాక్టర్ మహేష్, వైద్య సిబ్బంది పారామెడికల్ సిబ్బంది స్టాఫ్ నర్స్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన సేవాలాల్ సేనా రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ దంపతులు





**బాలానగర్ మేజర్‌న్యూస్:** సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు సభావత్ శ్రీనివాస్ నాయక్, ఆయన సతీమణి సభావత్ విజయ ఎంపీ డీకే అరుణ సమక్షంలో మంగళవారం మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలకు ఆకర్షితులయ్యామని, బీజేపీ పార్టీలో భాగస్వాములు కావాలనే ఉద్దేశ్యం తో కాషాయ కండువా కప్పుకోవడం జరిగిందనీ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ కష్టపడి పనిచేస్తే పార్టీలో తప్పక గుర్తింపు లభిస్తుందని ప్రోత్సహించడం జరిగిందనీ ఆమె తెలిపారు. మాజీ ఎంపి సీతారాం నాయక్, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ నేతృత్వంలో ఈ చేరికలు జరిగాయనీ శ్రీనివాస్ నాయాక్ తెలిపారు సందర్భంగా ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని శ్రీనివాస్ నాయక్ కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్ నేనావత్, రాష్ట్ర నాయకులు రితేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం విషయంలో తప్పక నాణ్యత పాటించాలి

### - స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ ఖలీల్ అహ్మద్





**కృష్ణ మేజర్ న్యూస్ :** మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా అందించే బియ్యం విషయంలో తప్పక నాణ్యత పాటించాలని మండల స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ ఖలీల్ అహ్మద్ అన్నారు. మంగళవారం మండలంలోని ఖాన్ దోడ్డి ప్రాథమిక పాఠశాలను మండల స్పెషల్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనంలో పోషకాలతో కూడిన పౌష్టికాహారం విద్యార్థులకు అందించాలని అన్నారు. ముఖ్యంగా వంట గదుల పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ,తాజా కూరగాయలతో మధ్యాహ్న భోజనం రుచిగా వండాలని వంట నిర్వాహకులకు సూచనలు, సలహాలు సూచించారు. గదులో భద్రపరిచిన బియ్యం, ఆహార పదార్థాలు వాటి నాణ్యతలు పరిశీలించారు. బియ్యం విషయంలో నాణ్యత లేనిచో ఆ స్టాక్ ను రీటన్ పంపించి కొత్త రైస్ స్టాక్ ను తెప్పించుకోవాలని ప్రధానోపాధ్యాయులకు స్పెషల్ ఆఫీసర్ సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని ప్రతిరోజు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేయ్యలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు పరిశుభ్రమైన త్రాగునీరు అందించాలన్నారు. రికార్డు, రిజిస్టర్లను పరిశీలించి, పాఠశాల ఆవరణలోని పరిసరాల పరిశుభ్రత పట్ల సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రాఘవేంద్ర, ఉపాధ్యాయులు మోహన్, పంచాయతీ సిబ్బంది తాయప్ప, మహాదేవ్, వంట నిర్వాహకులు,పాల్గొన్నారు.

## బ్లడ్ గ్రూప్.. హిమోగ్లోబిన్ నిర్ధారణ శిబిరం



**జడ్చర్ల మేజర్ న్యూస్:** డా. బి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సూక్ష్మజీవ శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్లడ్ గ్రూప్, హిమోగ్లోబిన్ పరిమాణాల నిర్ధారణ శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.డి నర్మద ప్రారంభించగా కళాశాలలోని విద్యార్థులకు, అధ్యాపకులకు బ్లడ్ గ్రూప్ హిమోగ్లోబిన్ పరిమాణాల నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమం వల్ల విద్యార్థులు తమ బ్లడ్ గ్రూప్ ని తెలుసుకోవడం, హీమోగ్లోబిన్ శాతం తెలుసుకోవడం వల్ల రక్తహీనత సమస్యలు ఉంటే దానికి కావలసిన జాగ్రత్తలు తీసుకోవడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని సూక్ష్మజీవ శాస్త్ర విభాగాధిపతి డా.ఏ.మాధురి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా 150 మంది విద్యార్థులు, అధ్యాపకులు లబ్ధిపొందారన్నారు. పరీక్షలు నిర్వహించిన వారిలో సుమారుగా 30 శాతం మంది రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు. కార్యక్రమం అనంతరం రక్తహీనతను తగ్గించుకోవడానికి కావలసిన పోషకాహార నియమాలను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. బి. సదాశివయ్య, ఎల్. ప్రవీణ్ కుమార్, అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## జాతరలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

### - డిఎస్పీ నల్లపు లింగయ్య



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ లింగంపల్లి లో జరుగుతున్న ఎల్లమ్మ జాతర సందర్భంగా పోలీసులు అప్రమత్తంగా ఉండాలనీ నారాయణపేట డిఎస్పి ఎన్ లింగయ్య పోలీసులు పోలీసులను ఆదేశించారు. మంగళవారం ఉదయం లింగంపల్లి రేణుక ఎల్లమ్మ అమ్మవారిని డిఎస్పీ దర్శించుకు న్నారు. అనంతరం జాతర వద్ద పోలీస్బం దోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుం డా చూడాలని, ట్రాఫిక్ అంత రాయం లేకుండా ట్రాఫిక్ పాయింట్స్ ఏర్పాటు చేసి పార్కింగ్ ప్లేస్ లోనే పార్కింగ్ ఏర్పాటు చేయాలని అందుకు తగిన బందోబస్తు నిర్వహిం చాలని పోలీసులకు సూచిం చారు. భక్తులు దర్శనం చేసుకునే సమయంలో క్యూ లైన్స్ వద్ద బారికెట్స్ ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహిం చాలని, జాతరలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా 6 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. దొంగతనాలు జరగకుండా మఫ్టీలో పోలీసులనునియమిం చాలని రూరల్ ఎస్ఐ రాముడు కి సూచించారు. మహిళలు అమ్మాయిలను వేధింపులకు గురికాకుండా మఫ్టీపోలీసులతో నిఘా ఏర్పాటు చేసి ఆకతాయిలు ఎవరైనా వేధిం పులకు పాల్పడితే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై రాముడు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండలంలోని రైతు వేదికలో అన్ని గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ 53 చెక్కులను మంగళవారం మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడ పిల్ల పెళ్ళికి తల్లిదండ్రులు ఇబ్బందులు పడకూడదని ఆడపిల్లలకు ఓ గొప్ప వరం కళ్యాణ లక్ష్మి పథకమని ఆయన అన్నారు. ఈ డబ్బులను మహిళలు వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. గత ప్రభుత్వాలు చెక్కులను ఆలస్యంగా అందించే వారని కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలలలోనే లబ్ధిదారులకు అందిస్తామన్నారు . త్వరలోనే రేషన్ కార్డులు ఇందిమ్మలతో ఇళ్ల తో పాటు పలు పథకాలను అర్హులైన వారికి తమ ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. మండలంలో రహదారుల మరమ్మతులు సమస్య తీర్చుట కోసం వడ్వాట్, కోల్పూర్ మధ్యలో ఒక సబ్స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి,మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్, తాసిల్దార్ సురేష్ కుమార్, ఆర్ఐ శ్రీశైలం, శివరాం రెడ్డి, రవికుమార్, అంపన్న, ఆనంద్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్చకుడిపై దాడి హేయమైన చర్య

### - జిల్లా ధూప, దీప నైవేద్య అర్చక సంఘం ప్రతినిధులు



**పాలమూరు మేజర్ న్యూస్ :** చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడి చేయడం హేయమైన చర్య అని ఉమ్మడి జిల్లా ధూప, దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు జి.రవికుమార్, సంఘం జిల్లా అధ్యక్షుడు జంగం మహేష్, ప్రధాన కార్యదర్శి కుమార స్వామి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో అర్చకులపై వరుసగా దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడిగా రంగరాజన్, ఆయన కుటుంబం ఎంతో సేవలు అందిస్తున్నదని అన్నారు. ఆయనపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించి, ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అర్చకుల పై వరుసగా జరుగుతున్న దాడులకు నిరసనగా , అర్చకుడు రంగరాజన్ పై జరిగిన దాడిని ఖండిస్తూ రాష్ట్ర దూప, దీప నైవేద్య అర్చక సంఘం పిలుపుమేరకు నేడు బుధవారం చలో చిలుకూరు బాలాజీ ఆలయం కార్యక్రమం నిర్వహించి సంఘం తరపున సంఘీభావం తెలుపుతామని అన్నారు. జిల్లాలోని ధూప దీప నైవేద్య అర్చకులు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు చిలుకూరు బాలాజీ దేవాలయానికి తరలిరావాలని వారు కోరారు.

## ఇండ్లు కోల్పోయిన నిర్వహిస్తులకు 50 లక్షలు పరిహారం ఇవ్వాలి

### - సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బండపల్లి బాలస్వామి



**చారకొండ, మేజర్‌న్యూస్:** జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారి 167లో భాగంగా మండల కేంద్రంలో నిర్మాణం చేపడుతున్న బైపాస్ రోడ్డులో ఇండ్లు కోల్పోయిన నిర్వాసిత లకు 50 లక్షల పరిహారం ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బండపల్లి బాలస్వామి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని చెర్కుపల్లి చౌరస్తాలో ఇళ్లు కోల్పోయిన నిర్వాసితుల రిలే నిరహారదీక్షలు చేపట్టడంతో సీపీఎం మండల కార్యదర్శి బాలస్వామి వారికి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బైపాస్ రోడ్డుకు అడ్డు వస్తున్న నిరు పేదలకు చెందిన 29 మంది ఇళ్లను అధికారులు నేలమట్టం చేయడం జరిగిందని అన్నారు. దీంతో నిర్వాసితులు తలదాచుకోవడానికి నీడలేక నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇళ్లను నేల మట్టం చేసి వారం రోజుల గడుస్తున్న అధికారులు. ప్రజాప్రతినిధులు నిర్వాసితులను ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నిర్వాసితులకు ఇచ్చిన పరిహారంతో 100 గజాల స్థలం రాని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. నిర్వాసితులను అన్ని విదాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఇంటి జాగతో పాటు ఇళ్లు నిర్మించి, పరిహారం రూ.50 లక్షలు పెంచేవరకు రిలే నిరహార దీక్షలు కొనసాగిస్తామని నిర్వాసితులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సండూరి చిట్టెమ్మ. జెల్ల అలివేల, గుండె కృష్ణయ్య గౌడ్, నూనే విష్ణు, గుండె బాల్ నారిగౌడ, గుండె అనసూయమ్మ, గుండె యాదమ్మ, లాలమ్మ, వెంకటమ్మ, రాములమ్మ, కిరణ్, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన బిఆర్ఆర్ విద్యార్థులు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల కు చెందిన డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు మంగళవారం స్థానిక భూసార పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. డి. నర్మద, రసాయన శాస్త్ర విభాగాధిపతి డా. రుకియా భాను ఈ సందర్భంగా మాట్లాడుతూ వృక్షశాస్త్రం, రసాయన శాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో బి.ఎస్సీ తృతీయ సంవత్సర విద్యార్థులతో భూసార పరీక్ష కేంద్రాన్ని సందర్శించినట్లు తెలిపారు. మృత్తిక గుణాలు, పోషక విలువలు, వ్యవసాయ ఉత్పాదకతపై అవగాహన కల్పించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. మృత్తిక పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, సుస్థిర వ్యవసాయ విధానాల గురించి ప్రయోగ అనుభవం పొందేందుకు ఇది సహాయపడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎడిఎ గ్రేస్ ఎవాంజలిన్, ఏ.ఓ. లావణ్య, రేవతి, ప్రత్యూష, ఏఈఓ షరీఫ్, నాగన్న, సీతారాంలు భూసార పరీక్ష కేంద్రంలో నిర్వహించే ప్రయోగాల గురించి వివరించారు. వివిధ నేలలలో నిర్వహించే భూసార పరీక్షలకు నమూనాను సేకరించే విధానము, వివిధ భూసార పరీక్షలను ప్రత్యక్షంగా ప్రయోగపూర్వకంగా విద్యార్థులకి తెలియజేశారు. ఈ సందర్శన ఫలితంగా తమ పంట నేలల భూసార పరీక్షల అనుభవాన్ని ప్రత్యక్షంగా పొందడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిహెచ్ .వెంకటేశ్వర్లు ఏ .రజిని, కె.లత, 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సమక్షంలో జీ.పీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మంగళవారం పోలింగ్ సిబ్బంది మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ సమక్షంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. జిల్లారెవెన్యూ డివిజన్లలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓ ల ర్యాండమైజేషన్ జరిపారు. మాస్టర్ ట్రైనర్స్ చే వీరికి పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జడ్. పి. సి. ఈ. ఓ. భాగ్యలక్ష్మి, డి. పి.. ఓ. కృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందికి నిర్వహణ, నిబంధనలపై అవగాహన కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** జడ్.పి.టి.సి.,ఎం.పి.టి.సి, గ్రామ పంచాయతీ ఎన్నికల కు మాస్టర్ ట్రైనర్ లుగా నియమించిన వారు ఎన్నికల సిబ్బందికి ఎన్నికల నిర్వహణ నిబంధనలపై అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.మంగళ వారం జడ్.పి.సమావేశ మందిరం లో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ లు మండల స్థాయి ట్రైనర్ లకు జడ్.పి.టి.సి.,ఎం.పి.టి.సి,గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై శిక్షణ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జడ్.పి.టి.సి.ఎం.పి.టి.సి ఎన్నికల నిర్వహణకు నోడల్ అధికారులను,అర్. ఓ., ఏ.అర్. ఓ లను నియమించినట్లు, అలాగే గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు నోడల్ అధికారులను,స్టేజ్ 1 అర్. ఓ, ఏ.అర్. ఓ,స్టేజ్ 2 అర్. ఓ లను నియమించినట్లు తెలిపారు. ఈ ఎన్నికల శిక్షణ కార్యక్రమాలు ఈ నెల 15 లోగా పూర్తి చేయాలని అన్నారు. మండల స్థాయి మాస్టర్ ట్రైనర్ లు జడ్.పి.టి.సి.,ఎం.పి.టి.సి. గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి మండల స్థాయిలో శిక్షణ నిర్వహించాలని అన్నారు.శిక్షణలో సందేహాలు నివృత్తి చేసుకోవాలని అన్నారు.,రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనలు,హ్యాండ్ బుక్ క్షుణ్ణంగా చదివి ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,జడ్.పి.సి. ఈ. ఓ వెంకట రెడ్డి,డి. ఈ. ఓ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలను కొనసాగించాలి



**అమరచింత, మేజర్ న్యూస్:** పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ యొక్క ఆశయాలను కొనసాగించాలని బిజెపి జిల్లా నాయకులు మేర్వరాజు, నరాల నారాయణ, క్యామ భాస్కర్ పిలుపునిచ్చారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలోని బిజెపి జండా కట్ట దగ్గర దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతిని పురస్కరించుకొని దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేస్తూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి పునాదులు వేసి పార్టీ బలోపేతానికి కృషిచేసిన దీన్ దయాల్ ఉపాధ్యాయను ఆదర్శంగా తీసుకొని కార్యకర్తలందరూ చైతన్యవంతంగా కృషిచేయాలని వారు కోరారు. భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన పేరిట 25 కోట్ల గ్రామీణ ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని వారు వివరించారు. బిజెపి నాయకులు, పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గూర్చి ప్రజలకు అవగాహన కల్పించేటట్లు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మరాటి అశోక్ కుమార్, నరాల సిద్దు, శ్రీనివాస్ యాదవ్, రామకృష్ణ, రవి, వంశీ, వెంకటేష్, రాజు, విజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చ్ 9న హైదరాబాద్‌లో పద్మశాలి మహాసభ
## పద్మశాలి శంఖారావం యొక్క గోడపత్రిక లు విడు దళ



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో పద్మశాలి మహాసభ సందర్భంగా మంగళవారం శ్రీ భక్త మార్కండేయ దేవాలయం తెలకపల్లి నందు 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి మహాసభ మార్చ్ 9న ఎగ్జిబిషన్ గ్రౌండ్, హైదరాబాద్ నందు పద్మశాలి శంఖారావం యొక్క గోడపత్రికను తెలకపల్లి భక్త మార్కండే ఆలయం నందు పద్మశాలి కుల బాంధవులు ఆవిష్కరణ చేయడం జరిగింది. కావున మార్చ్ 09న కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ పద్మశాలి శంఖారావం దిగ్విజయం చేయగలరని మనవి చేస్తున్నాము, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, జిల్లా పద్మశాలి సంఘం నాయకులు నాగుల వెంకటేశ్వర్లు, మరియు తెలకపల్లి పద్మశాలి సంఘం అధ్యక్షులు, మాకం వెంకటేశ్వర్లు, మరియు కార్యదర్శి బోడ శ్రీనివాసులు మాకం మోహన్, బోడ గణేష్, కర్నాటి బాలస్వామి, మాకం శ్రీనివాసులు, మాకం భాస్కర్, సామల నవీన్, మాకం మధుసూదన్, భాస తిరుపతయ్య, ఉప్పల శ్రీనివాస్, పున్న చంద్రమౌళి, మాకం రామచంద్రయ్య, మాకం మల్లేష్ పాల్గొనడం జరిగింది.

## బుద్ధారంలో టీబీ నిర్ధారణ పరీక్షలు





**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలో ఉచితంగా టీబీ నిర్ధారణ పరీక్షలు మండల వైద్యాధికారి కృష్ణకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు టీబీ నిర్మూలన కోసం 100 రోజులపాటు విస్తృత ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు గ్రామ ప్రజలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుని క్షయ రహిత గ్రామముగా కృషి చేయాలని ఎవరికైనా వ్యాధి నిర్ధారణ అయితే అప్పటికప్పుడు మందులు ఇచ్చి మందులు వాడిన అన్ని రోజులు నెలకు వెయ్యి రూపాయల చొప్పున నిశ్చయ పోషణ యోజన పథకం కింద ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ తెలిపారు దాదాపు 108 మందికి ఎక్సరే తియ్యగా ఇద్దరికీ వ్యాధి నిర్ధారణ అయిందని వారికి వెంటనే మందులు ఇవ్వడం జరిగినట్లు తెలిపారు 25 మందికి వ్యాధి నిర్ధారణ నిమిత్తం తెమడ ను సేకరించి ల్యాబ్ కు పంపించినట్లు తెలిపారు 12వ తేదీ మంగళవారం పలికేపాడు 13వ తేదీ చెన్నూరు 14వ తేదీ తాడిపర్తి 15వ తేదీ జయన్న తిరుమలాపురం 17న ఏదుట్ల 18న చాకలి పల్లి కొత్త తండా పాత తండా 19న గోపాల్పేట సబ్ సెంటర్లలో పరీక్షలు నిర్వహించబడునని ఇందుకు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కోరారు.

## రాష్ట్రస్థాయి సెమినార్ కు ఉపాధ్యాయుడు ఎంపిక



**కోస్గి మేజర్ న్యూస్:** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ సంస్థ సహకారంతో నిర్వహించే రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ కు నారాయణ పేట జిల్లా కోస్గి మండలం మీర్జాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు వార్ల మల్లేశం సమర్పించిన పరిశోధన పత్రాలు ఎంపికయ్యాయి. ఈ సందర్భంగా మంగళవారం ఇందుకు సంభందించిన వివరాలను తెలియజేస్తూ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ డైరెక్టర్ రమేష్ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. ప్రపంచ అభివృద్ధిలో సైన్స్ అనే అంశాన్ని ప్రధాన అంశం గా నిర్ణయించగా, పర్యావరణ సమతుల్యత కాపాడటంలో సుస్థిరాభివృద్ధి అనే ఉప అంశంలో భాగంగా పాఠశాల స్థాయి నుండి పర్యావరణ సంక్షోభ నివారణ పై అవగాహన అనే అంశానికి సంబంధించి రూపొందించిన పరిశోధన పత్రాలు ఎంపికయ్యాయని తెలిపారు. ఈ నెల 28 న సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణా సంస్థలోగల గోదావరి ఆడిటరియంలో ప్రదర్శన ఇవ్వాలని ఆహ్వానం అందినట్లు తెలిపారు.ఈసందర్భంగా తమ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు ఎంపిక కావడం పట్ల తోటి ఉపాధ్యాయులు,విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందించారు.

## సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ పై అధికారులతో సమీక్ష
### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని ఆర్డీవోలు నీటిపారుదల, ఆర్‌అండ్‌బి, జాతీయ రహదారుల అధికారులు, తహసిల్దార్ అధికారులతో సాగునీటి ప్రాజెక్టుల, జాతీయ రహదారి నిర్మాణం, కొరకు భూసేకరణ పై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టులకు కావలసిన భూ సేకరణ పనులు వేగంగా జరగాలని, సాగునీటి ప్రాజెక్టులకు ఆటంకం లేకుండా సత్వరమే పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రెవిన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలోని తాడూరు, బిజినపల్లి, వెల్దండ, కల్వకుర్తి, తిమ్మాజీపేట ఊరుకొండ వంగూరు మండలాల్లో సేకరిస్తున్న భూసేకరణపై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఇప్పటికే జిల్లాలో నిర్మాణా దశలో జరుగుతున్న ఎత్తిపోతల పథకాలకు కావలసిన భూసేకరణ పనులను పెండింగ్ లో లేకుండా చూడాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నాగర్ కర్నూల్ ,కొల్లాపూర్ నియోజకవర్గా లలో జాతీయ రహదారి కొరకు సేకరించాల్సిన భూమి వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జాతీయ రహదారి నిర్మాణం కొరకు సేకరించా ల్సిన భూ సేకరణ పనులను అడిగి తెలుసుకున్నారు, వీలైనంత తొందరగా భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా ప్యాకేజీ 29 ,30 ఇంకా సేకరించవలసిన భూమి ఎంత వుందో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులు భాగంగా ప్యాకేజీ 29 ,30 నాకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయనున్నట్లు అందుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను , సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్యాకేజ్ 29 ,30 లకు సంబంధించి న పనులు సర్వే స్టేజీలో పెండింగ్లో ఉండొద్దని సూచించారు. భూసేకరణ ప్రక్రియ లో ఎలాంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్, మహబూబ్ నగర్ జిల్లా భీమా ప్రాజెక్ట్ భూ సేకరణ అధికారి మధుసూదన్ నాయక్, ఆర్డీవో, నీటిపారుదల శాఖ అధికారులు, జాతీయ రహదారుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం




**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని మహబూబ్ నగర్ జిల్లా ఎస్.పీ. డి.జానకి తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపు, విక్రయం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సాధించి జిల్లాలో అనుమతి లేకుండా ఇసుకను తరలించడం, అక్రమంగా నిల్వ చేయడం వంటి కార్యకలాపాలను నిరోధించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక దాడులు నిర్వహిస్తోంది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో దాడులు చేసి, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇసుక తరలిస్తూ పట్టుబడిన వారిపై కఠిన చట్టాలతో కేసులు నమోదు ఇసుక అక్రమ ప్రివెన్షన్ ఆఫ్ డ్యామేజ్ టు పబ్లిక్ ప్రాపర్టీ చట్టం, మైన్స్ అండ్ మినరల్స్ చట్టం యాక్ట్ ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ అనుమతులున్న వారికి మాత్రమే ఇసుక రవాణా, విక్రయించేందుకు హక్కు ఉందని ఇతరులెవరైనా తాము సబ్ కాంట్రాక్టర్స్ అంటూ ఇసుక రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణా గురించి ప్రజలు సమాచారం అందించాలని 100 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రభుత్వ అనుమతి ఉన్న ఇసుక రీచ్‌లు, స్టాక్ పాయింట్ల భద్రతను పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి, నిఘా పెంచుతున్నామని తెలిపారు. ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే లేదా అధిక ధరలకు విక్రయిస్తే, వారిపై కఠిన సెక్షన్లు కింద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక లావాదేవీలు జరిపే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయి అని స్పష్టం చేశారు.

## సమాజానికి అక్కరకు వచ్చే మేధావులు, ఉపాధ్యాయులకు సన్మానం చేయడం మాకు లభించిన గొప్ప వరం
### - అలాగే ప్రజాసేవ పేరుతో అవినీతి చేసే అక్రమార్కులకు సన్మానం చేయడం సిగ్గుచెట్టు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఈరోజు వనపర్తి జిల్లా కేంద్రంలో, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గణిత అవధాని, రిటైర్డ్ టీచర్ అనంతప్ప యాదవ్ ని, ప్రముఖ కార్టూనిస్టు రేపు రవీంద్ర భారతిలో రాష్ట్రస్థాయి పురస్కారం పొందనున్న, రిటైర్డ్ టీచర్ శేషి రెడ్డిని అఖిలపక్ష ఐక్యవేదిక వేదిక నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ గణిత అవదానిగా పేరు తెచ్చుకున్న, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, గణిత శాస్త్ర రిటైర్డ్ ఉపాధ్యాయుడు 75 సంవత్సరాల వయసులో కూడా అవలీలగా గణిత శాస్త్ర విజ్ఞానము అందిస్తున్న అనంతప్ప యాదవు ను సన్మానించడం మా అదృష్టమని, అలాగే మీలో ఎవరు కోటీశ్వరుడు ప్రోగ్రాం తో రాష్ట్ర స్థాయిలోనే గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ కార్టూనిస్టు, రిటైర్డ్ టీచర్, శేషిరెడ్డి కి రేపు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రవీంద్రభారతిలో పురస్కారం అందజేస్తున్న సందర్భంగా వారిని కూడా ఘనంగా సన్మానించడం జరిగిందని. కానీ వనపర్తి మేధావులు సంఘసంస్కర్తలు, రాజకీయ ప్రముఖులు ఆలోచించి అవినీతిపరులకు, విక్రమార్కులకు సన్మానాలు చేయకుండా, ఇలాంటి సమాజానికి పనికివచ్చే ఇంటలెక్చువల్సుకు సన్మానాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ తో పాటు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, బి.ఆర్.ఎస్ నాయకులు బొడ్డుపల్లి సతీష్, బిసి నాయకులు గౌని గాడి యాదయ్య, శివకుమార్, మోహన్ గౌడ్, విజేత రాములు, వెంకటేష్, నాగరాజు, రామస్వామి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దీన్ దయాళ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన బి జె పి నాయకులు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఈరోజు అనగా మంగళవారం రోజున భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా కార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏకాత్మ మనవతావాదాన్ని ప్రవచించి అంత్యోదయ విధానాన్ని రూపొందించి ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపికి పటిష్ట పునాదులు వేసిన బిజెపి వ్యవస్థాపకులు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా వారి స్మృతికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ మాట్లాడుతూ ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ ముస్లిం సంతుష్టి కరుణ హిందూ ధర్మ వ్యతిరేక విధానాలకు నిరసనగా 1951 అక్టోబర్ 21న భారతీయ జనసంఘ్ ఏర్పాటు చేయడం జరిగిందని తదనంతరం జనతా పార్టీ, భారతీయ జనతా పార్టీగా నేడు దేశంలో 21 రాష్ట్రాలలో బిజెపి బిజెపి అధికారంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో 3 వ పర్యాయం కేంద్రంలో అధికారం చేపట్టి పండిత్ దీన్దాయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన పాలనతో 25 కోట్ల గ్రామీణ ప్రజలను బిపిఎల్ నుండి బయటకు తీసుకు రాగలిగారని జమ్ము కాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దు చేయాలన్న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ దీన్ దయల్ ఉపాధ్యాయ అభిష్టాన్ని ప్రధానమంత్రి నరేంద్.

సూర్య
www.suryaa.com



# పోలింగ్ స్టేషన్ల అభ్యంతరాలు తెలపండి : ఎంపీడీవో వెంకట్రాములు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పోలింగ్ స్టేషన్ల అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలపాలని ఎంపీడీవో వెంకట్రాములు తెలిపారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ స్టేషన్ల ప్రచురణ పత్రాలను విడుదల చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్సులు తమ తమ గ్రామ పంచాయతీలలో ఎంపీటీసీ, జడ్పిటిసి 2024 ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ వివరములను ఈనెల 11నుండి గ్రామపంచాయతీలో ప్రచురించాలని తెలిపారు, దానికి సంబంధించిన అభ్యంతరాలు ఏమైనా ఉంటే ఈనెల 13 వరకు తెలపాలని సూచించారు, అదేవిధంగా ఈనెల 14న మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమక్షంలో సమావేశం నిర్వహించి ఈనెల 15న తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని ఎంపీడీవో వెంకట్రాములు పేర్కొన్నారు. ఈ విషయం ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలం కుచ్చర్కల్ గ్రామంలో ఎర్ర లక్ష్మయ్య(65) అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన గౌరవ అధ్యక్షులు గంగాపూర్ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ నర్సింహులు,కర్ణాకర్ గౌడ్, హరికృష్ణ గౌడ్,మిద్దె యాదయ్య, రాములు, తుప్పుడు శివ, జంగయ్య, సురేష్, నరేష్ గ్రామస్తులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ.



**రాజపూర్ :** మండలంలోని దొండ్లపల్లి,చొక్కంపేట గ్రామంలో గ్రామంలో స్వయం పరిపాలన దినోత్సవం ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా నరిగె ఋషివేందర్ మాదిగ, ఉపాధ్యాయలుగా అక్షర, విశాలి, అతీఫ్, వరుణ్, చరణ్, రాకేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి, శిల్ప, లలిత ఉన్నారు.

# అక్రమ ఇసుక దందా పై ఉక్కుపాదం మోపాలి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా పరిధిలో ఇసుకసురూలపై ఉక్కు పాదం మోపి కఠినంగా వ్యవహారించాలని, కేసులు నమోదు చేసి కట్టుదిట్టం చేయాలనీ జిల్లా అధికారు లకు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశించారు.జిల్లా పరిధిలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ప్రభుత్వ నిబంధ నల ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇసుక అక్రమ రవాణా, నిరో ధించేందుకు ప్రజలు డయల్ 100 కు కాల్ చేసి పోలీసు వారికీ సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. జిల్లా లో ఎవరైనా, ఎక్కడైనా ఇసు కను అక్రమంగా తరలించినా, అధిక ధరలకు విక్రయించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. జిల్లాలో ప్రభుత్వం కేటాయిం చిన ఇసుక రీచ్‌లు, స్టాక్ పాయింట్ల వద్ద భద్రత చర్యలు చేపట్టనున్నట్టు సూచించారు. పోలీసు వారి సూచనలకు విరుద్ధంగా ఎవ రైనా అక్రమంగా ఇసుక తర లిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి పొందిన వారికి మాత్రమే రాష్ట్రంలో ఇసుక తరలించేందుకు, విక్రయించేందుకు అనుమతి ఉందన్నారు. ఇతరులు ఎవరైనా తాము ఇసుక సబ్ కాంట్రాక్టర్స్ అని, ఇతర పేర్లతో ఎటువంటి లావాదేవీలు జరిపినా అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# స్పెల్ బి విజేతలకు నగదు మరియు బహుమతులు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల స్థాయి స్పెల్ బి (ఆంగ్ల పదజాల) పోటీలలో ప్రతిభ కనబరచి మండల స్థాయిలో ప్రథమ బహుమతులు సాధించిన మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన శ్వేత, 4వ తరగతి, అనోన్య 5 వతరగతి అనే ఇద్దరు విద్యార్థులకు సి ఎల్ ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ వి. రాజ మహేందర్ రెడ్డి నగదు పురస్కారాలతోపాటు విద్యార్థులకు బహుమతులను అందజేసినట్లు మండల విద్యాధికారి సి. శ్రీనివాస్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిచంద్రశేఖర్, ఉపాధ్యాయులు రవి, సునీల్ కుమార్ , కవిత, శ్రావణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ కేంద్రాల జాబిత విడుదల : ఎంపీడీవో ఇసాక్ హుసేన్



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలో 6 ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు సంబందించి 41 పోలింగ్ కేంద్రాల జాబితాను మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఇసాక్ హుసేన్ విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో 41 పోలింగ్ కేంద్రాలను గుర్తిం చినట్లు చెప్పారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో దాదాపు 515కు పైగా ఓటర్లు ఉంటారని పేర్కొన్నారు. రానున్న ఎంపీటీసీ, జెట్పీటీసీ ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్న ఎంపీడీవో పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ క్రీడలు జీవితంలో భాగం కావాలి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** క్రీడలు మానసిక శారీరక దారుఢ్యం పెంచే క్రీడలు జీవితంలో భాగం కావాలని నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో వారం రోజుల పాటు అయోధ్య సేన ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ పోటీలలో 22 వార్డు క్రీడాకారులు మొదటి బహుమతిగా కప్ తో పాటు 20 వేల నగదు గెలుచుకున్నారు.ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను అభినందించి ఆయన మాట్లాడుతూ విద్యార్థుల శరీర దృఢత్వానికి ఉపయోగపడే ఆటలను యువకులు విద్యా ర్థులు ఉప యోగించుకో వాలని అన్నా రు.అంతేకాకుండా క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు అభిస్తాయనిఅన్నారు.అందుకు గాను చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు.ఈకార్యక్రమంలో వార్డు పెద్దలు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండలంలో మంగళవారం ఉదయం నుండి ఎమ్మెల్యే ఎమ్మెల్యేగా రెడ్డి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ లో మంజూరైన సిసి రోడ్లు బిటి రోడ్లకు శంకుస్థాపనలు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించబడని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి తెలిపారు తాడిపర్తి చెన్నూరు బుద్ధారం పోలికపహాడ్ కన్నమయకుంట తండా గోపాలపేట జయన్న తిరుమలాపురం మున్ననూరు గ్రామాల్లో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు మండలంలోని గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు హాజరుకావాలని కోరారు

# అబద్ధాలు మాట్లాడేందుకు సిగ్గు అనిపించడం లేదా కేటీఆర్




**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి లో నిర్వహించిన రైతు నిరసన సభలో అబద్ధాలు మాట్లాడినందుకు కేటీఆర్‌కు సిగ్గుగా అనిపించలేదా అని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి లు అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 10 ఏళ్ళు బిఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాలయాపన చేసి, దత్తత పేరుతో కొడంగల్‌ను మరో సిరిసిల్లను చేస్తానని మాట ఇచ్చి ముఖం చూపని కేటీఆర్ నేడు కోస్గికి ఏ ముఖం పెట్టుకొని వచ్చారని అన్నారు. దమ్ముంటే స్థానిక సంస్థల్లో పోటీ చేసి అభ్యర్థులను గెలిపించుకోవలని సవాలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గానికి వేల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తుంటే నేడు ఓర్వలేకే బిఆర్ఎస్ నాయకులు అడ్డుపడుతున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి అభివృద్ధికి ఒక రూపాయి తీసుకురాలేదని, నేడు కేటీఆర్ తో కలిసి అభివృద్ధిని అడ్డుకునేందుకు పావులు కదుపుతున్నారని విమర్శించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్న కిష్టప్ప, బెజ్జు రాములు, తుడుం శ్రీనివాస్, భీంరెడ్డి, మేకల రాజేష్,భానునాయక్, విక్రమ్ రెడ్డి, విద్యాసాగర్, మజ్జిగ సోమశేఖర్, బాలరాజ్, ఆనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హంపి అచ్యుత ఆశ్రమానికి బయలు దేరిన సాధకులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణం లోని సద్గురు అవధూత నర్సింహా స్వామి మఠం నుండి హంపి అచ్యుత అష్టంగా యోగ ఆశ్రమానికి గురువులు గోవర్ధన్ శారిస్వామి ఆధ్వర్యంలో మంగళవారం దాదాపు 25 మంది సాధకులు ప్రత్యేక వాహనం లో బయలు దేరి వెళ్లారు గురువులు గోవర్ధన్ శారి మాట్లాడుతు 3రోజుల పాటు ధ్యాన యోగ లో పాల్గొంటున్నట్లు ధ్యానం వలన మానసిక ప్రశాంతత దీర్ఘకాలిక రోగాలను అదుపులో ఉంచుకోనేందుకు ధ్యానం దోహద పడుతుందన్నారు ఈ కార్యక్రమంలో అనంత చారి రామకృష్ణ చింత నారాయణ అంజి గౌడ్ కిరణ్ డగె పాల్గొన్నారు.

# ఖబ్రస్థాన్ శుభ్రతకు చర్యలు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** షబ్-ఎ-బరాత్ ను పురస్కరించుకొని జడ్చర్ల మున్సిపాలిటీ 19వ వార్డులోని ఫజల్ బండ ముస్లిం ఖబ్రస్థాన్ లో మంగళవారం పారిశుధ్య చర్యలు చేపట్టారు. స్థానిక ముస్లిం నాయకులతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత ఖబ్రస్థాన్ ను సందర్శించారు. జేసిబి ఏర్పాటు చేయించి ముళ్ళకంపలను, పిచ్చి మొక్కలను, కంప చెట్లను తీయించారు. స్థానిక కౌన్సిలర్ సాజిదా సుల్తానాతో కలిసి పనులను పర్యవేక్షించారు. ఖబ్రస్తాన్ సెక్రెటరీ షేక్ సలీం, ఇఫ్తాకారుద్దీన్, కోనేటి నరసింహులు, ముఖిద్, ఈటె శీను, అజహార్, నవాజ్ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలు



**గండీడ్ మేజర్ న్యూస్:** జంగం రెడ్డి పల్లి గ్రామంలో పోచమ్మ గుడి నిర్మాణం, పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన పూర్తయిన సందర్భంగా మంగళవారం పోచమ్మ అమ్మవారికి అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో మహిళలు ఊరేగింపుగా వెళ్లి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## 14న విద్యుత్తు వినియోగదారుల సమావేశం

### - ఎస్ ఈ పీ .వీ .రమేష్



**పాలమూరు మేజర్ న్యూస్:** ఈనెల 14 వ తేది శుక్రవారం విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు విద్యుత్ శాఖ ఎస్ ఈ పివి రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్నగర్ సర్కిల్ టీజీఎస్పీడీసీఎల్ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒకటిన్నర గంటల వరకు సమావేశం ఉంటుందని తెలిపారు. సమావేశంలో సమస్యల పరిష్కార వేదిక చైర్ పర్సన్ టెక్నికల్ మెంబర్ పి నాగేశ్వరరావు, సిజిఎం ఫైనాన్స్ మెంబర్ రామాంజనేయక్, ఇండిపెండెంట్ నెంబర్ వెంకట్ హాజరు కానున్నారని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమకు సంబంధించిన దీర్ఘకాలిక విద్యుత్తు సమస్యలను వ్రాతపూర్వకంగా సమావేశంలో ఇచ్చి పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. వ్యవసాయానికి సంబంధించిన సమస్యలు ఉన్నవారు ఫిర్యాదు తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ పట్టా పాస్బుక్ జిరాక్స్ తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు.

## ఫలించిన నేనుసైతం పోరాటం

### - ఇసుక డంపులు సిజ్ చేసిన.... మైనింగ్, టాస్క్ ఫోర్స్, పోలీస్, రెవెన్యూ సిబ్బంది

### - సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్




**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఇసుక అక్రమ రవాణాపై నేనుసైతం చేస్తున్న పోరాటం ఫలించిందని సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ తెలిపారు. నేనుసైతం వరస ఫిర్యాదుల నేపథ్యంలో ఇసుక అక్రమ రవాణాపై ఎట్టకేలకు జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మంగళవారం ఆచార్యపూర్, కొత్తూరు, సూరారం వద్ద ఇసుక మాఫియా అక్రమంగా ఏర్పాటు చేసిన డంపులను సీజ్ చేసినట్లు ప్రవీణ్ కుమార్ తెలిపారు. గత కొంతకాలంగా మహబూబ్ నగర్ జిల్లా కోయిల్ కొండ మండలంలో ఇసుక మాఫియా యాదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణాను కొనసాగిస్తుందన్నారు. ఈ అక్రమ రవాణాపై తాము ఎప్పటికప్పుడు సాక్షాదారులతో సహా జిల్లా రెవిన్యూ, పోలీస్, మైనింగ్ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తూనే వస్తున్నామని ఆయన తెలిపారు. ప్రధానంగా కోయిల్ కొండ మండలంలోని లింగల్చేడు, సూరారం, శేరివేంకటాపూర్, ఆచార్యపూర్, కొత్తూరు తదితర వాగుల నుంచి కొనసాగుతున్నరు. ఈ ఇసుక డంపుల విలువ దాదాపు 30 నుంచి 40 లక్షల్లో ఉంటుందని వారు పేర్కొన్నారు. ఇసుక మాఫియాపై కేసులు నమోదు చెయ్యాలి. ప్రవీణ్ కుమార్ మహబూబ్ నగర్ జిల్లా కోయిల్ కొండ మండలంలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఇసుక మాఫియాపై వెంటనే కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీలను సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్ కోరారు.

## వైభవంగా బనద ఎల్లమ్మ దేవి బ్రహ్మోత్సవాలు





**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కున్సిలో శ్రీ శ్రీ బనద ఎల్లమ్మ దేవి అమ్మవారి 19వ (జాతర) బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయని ఆలయ కమిటీ సభ్యులు, పూజారి తెలిపారు. ముఖ్య అతిథులుగా శ్రీ చేగుంట క్షీరలింగేశ్వర స్వామి విచ్చేసి మంగళవారం ఉదయం పవిత్రమైన కృష్ణ నదిలో అమ్మవారి గంగ స్నానం, జల్ది బిందె తో పాటు అమ్మవారి పల్లకి సేవ భక్తులు భక్తిశ్రద్ధలతో పురవీధుల గుండా డోళ్ళు వాయిద్యాలతో, మహిళలు పూనకాలతో వైభవోపేతంగా ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణ , కుంకుమార్చనలు, అభిషేక కార్యక్రమాలతో పాటు సాయంత్రం ప్రభోత్సవం నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, నిర్వహించి మొక్కులు చెల్లించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి దర్శించుకున్నారు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్న ప్రసాదాలు నిర్వహించారు. నేడు బుధవారం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ అభిషేకాలు, బిల్వార్చన , కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు చేపట్టి సాయంత్రం 5 :30 గంటలకు రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ,పూజారి తెలిపారు. ఈ ఉత్సవాలకు మండలంలో వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారన్నారు. 11 నుంచి 15 శనివారం వరకు అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు రాత్రిలో అఖండ భజన సంకీర్తన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## అమిత్ షా వెయ్యి జన్మలెత్తిన కమ్యూనిజాన్నీ అంతం చేయలేడు.

### - మతోన్మాదాన్ని కూకటి వేళ్ళతో పెకాలిస్తాం.

### - కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి. కూనంనేని సాంబశివరావు

### - కమ్యూనిస్టులు సమాజ చైతన్య చోదకులు.

### - ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి




మక్తల్ మేజర్ న్యూస్ : కేంద్ర హోంమంత్రి అమిత్ షా తలకెందులు చేసిన వెయ్యి జన్మలెత్తిన కమ్యూనిజాన్ని అంతం చేయ్య లేదని కొత్తగూడెం శాసనసభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. మంగళవారం. పట్టణ కేంద్రంలోని ఏ.ఆర్.ఎం ఫంక్షన్ హాల్ లో సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి కార్మిక ఉద్యమ నేత అమరజీవి సిహెచ్ కొండన్న సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా సిహెచ్ కొండన్న చిత్రపటానికి మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గేయాలు ఆలపించారు. సంస్మరణ సభలో ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... సిహెచ్ కొండన్న పేద కుటుంబంలో జన్మించి చిన్నతనము నుండే అభ్యుదయ భావాల వైపు ఆకర్షితుడై మార్క్సిజం లెనిజం సిద్ధాంతం వెలుగులో ఎర్ర జెండా నెత్తుకొని తాడిత పీడిత జనం పక్షాన కార్మిక కర్షకుల గొంతుకై నిలబడ్డ ధైర్యశాలి అని అన్నారు. దేశంలో మతోన్మాద విధానాలు పెచ్చరెల్లిపోతున్నాయని దీని ఫలితంగా దేశం పెను సవాళ్ళు ఎదుర్కొంటుందని అన్నారు. మతోన్మాద భావజాలాన్ని కూకటి వేళ్లతో పెకిలిస్తేనే దేశంలో భారత రాజ్యాంగానికి రక్షణ ఉంటుందని అన్నారు.మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ...కమ్యూనిస్టులు నిస్వార్థంగా సమాజ హితం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా జనం పక్షాన పోరాటాలు సాగిస్తారని కమ్యూనిస్టులు సమాజ చైతన్య చోదకులని అన్నారు. కొండన్న మక్తల్ ప్రాంతంలో అనునిత్యం ప్రజల పక్షాన గొంతు వినిపించేవాడని అలాంటి వ్యక్తి కోల్పోవడం ఈ ప్రాంతానికి తీరని నష్టదాయకమని అన్నారు. కొండన్న కుటుంబానికి అన్నివేళలా అండదండగా ఉంటామని హామీ ఇచ్చారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాట వెంకటరెడ్డి మాట్లాడుతూనరేంద్ర మోడీ ప్రభుత్వంలో దేశం అన్ని రంగాల్లో దివాలా తీస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ పీఠికకు సమాధి కడుతూ,సార్వభౌమాధికారాని సామ్రాజ్యవాద దేశాలకు తాకట్టు పెడుతూ దేశ సంపదను కొల్ల కొడుతున్నారని అన్నారు. హెూమ పక్షవాదులు సిపిఐ శ్రేణులు లౌకిక ప్రజాస్వామ్య ప్రత్యామ్నయం కోసం పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి కే.విజయరాములు, సిపిఐ మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్, సిపిఐ నారాయణపేట జిల్లా సమన్వయ కార్యదర్శి నరసింహ,సహాయ కార్యదర్శి సంతోష్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు కిరణ్ భగవంతు, సిపిఎం జిల్లా నాయకులు ఆంజనేయులు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఆంజనేయులు, సిపిఎం నాయకులు గోవిందరాజ్, సిపిఐ నాయకులు పి.సురేష్, సీ.ఎన్. శెట్టి శ్రీహరి,డి.రాము, వెంకటేష్,ఆర్.అల్వాల్ రెడ్డి, రాబర్ట్, కుతుబ్,రమేష్, భరత్, రఘు,నాగరాజు, పద్మావతి, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరులకు కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలి : డాక్టర్ పిడమర్తి రవి

### - ఫిబ్రవరి చివరి వరంలో జరిగే మాదిగ కృతజ్ఞత సభకు వేలాదిగా తరలి రావాలి



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ కోసం ఆలు పెరగని పోరాటం చేసి అసువులు బాసిన మాదిగ అమరవీరుల కుటుంబాలను మరియు మాదిగ ఉద్యమకారులను తెలంగాణ ప్రభుత్వమే ఆదుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి గారు అన్నారు. మంగళవారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో టీఎన్జీవో భవనంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు బొర్ర సురేష్ అధ్యక్షతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ ఏర్పాటుచేసిన కృతజ్ఞత సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కృతజ్ఞత సభకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న మహబూబ్నగర్ శాసనసభ్యులు యన్నం శ్రీనివాస్ రెడ్డి , ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ రవిని గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ మూడు దశాబ్దలకు పైగా జరిగిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో ఎంతో మంది మాదిగలు అమరులయ్యారని వారి కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఉందని కోరారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో తమ జీవితాలను త్యాగం చేసి పోరాటం చేసిన మాదిగ ఉద్యమకారులను గుర్తించి వారికి ప్రభుత్వం చేయూత కల్పించాలన్నారు.మూడు దశాబ్దాలకు పైగా జరిగిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఎస్సీ వర్గీకరణ అమలుపరిచిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఉందన్నారు. మహోతరమైన కార్యక్రమం చేసిన ప్రియతమ ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డికి తెలంగాణ సమాజం అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుపరిచిన క్యాబినెట్ కు శాసనసభ్యులు, శాసన మండల సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.వర్గీకరణ అమలుపరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంట మాదిగలు ఉండాలని కోరారు . భవిష్యత్తులో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ లభించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కచ్చితంగా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల చివరి వారంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన మాదిగ కృతజ్ఞత సభకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుంచి వేలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షులు మల్లెపోగు ప్రవీణ్ కుమార్ మాదిగ జేఏసీ నాయకులు గడ్డమీద గోపాలకృష్ణ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్ట యదన్న రాష్ట్ర కార్యదర్శి దండు దేవన్న జిల్లా విద్యార్థి అధ్యక్షులు శ్రీనివాస్ లు యావత అధ్యక్షులు కొత్త పలి కృష్ణ ఎమ్మార్పీఎస్ ఆర్ఆర్ రాష్ట్ర అధ్యక్షులు రాయకంటి రాందాస్,సింగిరెడ్డి పరమేశ్వర్ మాదిగ తెలంగాణ దళిత రెండు రాష్ట్ర అధ్యక్షులు బాలరాజు, మహనీయుల శోభయాత్ర జిల్లా అధ్యక్షులు పాత్తూరు రమేష్,బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, కృష్ణ, దినేష్,ఎర్రమళ్ళ మొగులయ్య కావలి కృష్ణ,రంగస్వామి, రవి, చెన్నయ్య,రాజారామ్, అరుణ్ పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి




**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** వేసవిలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.మంగళ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్,పబ్లిక్ హెల్త్ డి. ఈ.లు, ఏ.అర్.లు,ఎం.పి ఓ లతో త్రాగు నీటి సరఫరా పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సమీక్షలో భాగంగా మండలాల వారీగా ఓవర్ హెడ్ ట్యాంకులు ద్వారా నివాస ప్రాంతాలకు ప్రతిరోజు తాగునీటి సరఫరా చేయడంలో వారికి తలెత్తుతున్న సమస్యల వివరాలను ఎంపీఓలు, ఇంజనీరింగ్ అధికారుల ద్వారా తెలుసుకున్నారు.ఫిబ్రవరి 1 నుండి 10 వరకు గ్రామాల్లో త్రాగు నీటి సరఫరా పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు అధికారులు వివరించారు.స్పెషల్ డ్రైవ్ లో ఎం.పి. ఓ లు,పంచాయతీ కార్యదర్శులు,మిషన్ భగీరథ ఏ. ఈ.లు త్రాగు నీటి సరఫరా కు సంబంధించి చేపట్ట వలసిన రిపేర్ లు గుర్తించారు.అత్యవసర రిపేర్ లకు 2 కోట్ల 85 లక్షలు నిధుల మంజూరు కు ఇంజనీర్ ఇన్ చీఫ్ కు సమర్పించుటకు ప్రతి పాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. త్రాగునీటి అవసరాలకు అనుగుణంగా సరఫరా లేని చోట ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని కలెక్టర్ సూచించారు. పంపులు, మోటారు, వాల్వ్ ,పైపులు తదితర చిన్న తరహా రిపేర్లను ఎప్పటికప్పుడు నిర్వహించాలని ఆదేశించారు. అధికారులందరూ ప్రణాళిక బద్ధంగా సమన్వయంతో పనిచేసి వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు స్వచ్ఛమైన తాగునీరు అందించే విధంగా నిరంతరం పర్యవేక్షణ చేయాలని మిషన్ భగీరథ అధికారులును ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,మిషన్ భగీరథ ఎస్. ఈ జగన్మోహన్, మిషన్ భగీరథ ఇంట్రా ఈ ఈ పుల్లా రెడ్డి,గ్రిడ్ ఈ ఈ వెంకట రెడ్డి,వికారాబాద్ గ్రిడ్ ఈ ఈ చల్మా రెడ్డి, నాగర్ కర్నూల్ ఈ ఈ సుధాకర్ సింగ్ మహబూబ్ నగర్ మీన్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాచహళ్లి పోలింగ్ స్టేషన్ను పరిశీలించిన డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి



**వనపర్తిరూరల్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నాచహళ్లి గ్రామపంచాయతీ నందు గల యూపీ స్కూల్ సందర్శించి విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించడం జరిగింది అదే విధంగా పిల్లలు సక్రమంగా స్కూలుకు హాజరయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని హెచ్ఎం గారికి సూచించడం జరిగింది. అలాగే స్కూల్ నందు గల పోలింగ్ స్టేషన్ను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్ రెడ్డి గారు ఎంపీడీవో రాఘవ పంచాయతీ కార్యదర్శి నూతన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను సకాలంలో చెల్లించండి



**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో 13వ వార్డు 44 బ్లాక్ లో రామ్ నగర్ కాలనీలో ఇంటి పన్ను వసూలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు అధికారులు మాట్లాడుతూ ఇంటి పన్ను సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధికారులు శివా రెడ్డి చిదానంద రెడ్డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులపై న్యాయ అవగాహన సదస్సు

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ మరియు చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి డి. ఇందిరా మంగళవారం పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో పని చేయు ప్రదేశంలో లైంగిక వేదింపుల పై న్యాయ అవగాహన సదస్సు ను నిర్వహించినారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డి.ఇందిర మాట్లాడుతూ పోస్ యాక్ట్ సెక్సువల్ హెరాస్మెంట్ యాక్ట్ గురించి మాట్లాడి నారు. ఈ చట్టం 03.09.2012 పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టడం జరిగినది. తేదీ:26.02.2013 నాడు బిల్లు ఆమోదం పొందినట్లు తెలిపారు 1. మహిళలు పని చేయు కార్యాలయంలో వారిపై లైంగిక వేదింపులు నుండి రక్షణ కల్పించే ఇది ఒక చట్టం. 2. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 14, 15 ప్రకారం లైంగిక వేధింపు అనేది స్త్రీ ప్రాథమిక సమాన హక్కులను ఉల్లంఘి స్తుంది. 3. ప్రతి కార్యక్రమంలో 10 లేదా అంత కన్నా ఎక్కువ మంది ఉద్యోగులతో ఉన్న ప్రతి పని ప్రదేశం ఒక అంతర్గత ఫిర్యాదులు కమిటీని ఏర్పాటు చేయాలి. 4. లైంగిక వేధింపుపై అవగాహన కల్పించారు. మహిళలు ఎక్కడికి వెళ్ళిన భద్రత లేకుండా పోతుంది. కాబట్టి మహిళలు ఏమైనా సమస్యలు వచ్చిన జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ను సంప్రదించి మరియు సలహాలు, సూచనలు తీసుకోవచ్చని తెలియచేసినారు. ఎల్ఐసి చీఫ్ మేనేజర్ ఎం సురేష్ కుమార్ అసిస్టెంట్ డివిజన్ మేనేజర్ ఉషాదేవి సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం చేసిన మాజీ జడ్పీటీసీ



**అడ్డాకుల మేజర్ న్యూస్ :** కొంతకాలంగా కిడ్నీ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అడ్డాకుల మండల పరిధిలోని శాఖపూర్ కు చెందిన ఎండి జాంగిర్ ను మంగళవారం అడ్డాకుల మాజీ జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి పరామర్శించి వైద్య ఖర్చులకు రూ. 15000 ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు రూ. 35000 సమీకరించి బాధితుని కుటుంబ సభ్యులకు అందజేశారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆయన కోరారు. ఎండి జాంగిర్ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని మాజీ జడ్పీటీసీ శాఖాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో శాఖాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గోద జయన్న గౌడ్, శాఖపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కావలి నాగరాజు, బలిజ యాదయ్య, యువ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, భాస్కర్ గౌడ్, బీఆర్ఎస్ శాఖాపూర్ గ్రామ యూత్ ప్రసిడెంట్ రాము, విష్ణువర్ధన్ గౌడ్, బాలయ్య యాదవ్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి : జిల్లా ఎస్పీ



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** మంగళవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా బాలల సంరక్షణ శాఖ, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ భరోసా అధికారులతో ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ బాల్య వివాహాలకు సంబంధించిన సంఘటనలు చోటుచేసుకోవడానికి వీల్లేదని ఆదేశించారు. బాల్య వివాహాలకు బాధ్యులైన తల్లిదండ్రులు, బంధువులు, పూజారులు ప్రతి ఒక్కరిపై కేసు నమోదు చేయాలని ఎస్పీ సూచించారు. గత రెండేళ్లలో బాల్య వివాహాలకు సంబంధించిన జాబితా తీసి విచారించి బాధ్యులపై కేసులు నమోదు చేయాలని చెప్పారు. బాల్య వివాహాల నియంత్రణకు గ్రామ స్థాయిలో "గ్రామీణ స్థాయి బాలల సంరక్షణ కమిటీ(వీసీపీసీ), మండల బాలల పరిరక్షణ కమిటీ (ఎంసీపీసీ )" ఏర్పాటు చేసి వాటిని బలోపేతం చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి వారం ప్రత్యేకాధికారులు, కార్యదర్శులతో అంగన్వాడీలు వీసీపీసీ కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు. అన్ని మతాలకు సంబంధించి వివాహాలు జరిపించే పెద్దలను కూడా ఈ సమావేశాలకు ఆహ్వానించాలని చెప్పారు. బాల్య వివాహాలకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చర్యలు ఉంటాయని సమావేశాల్లో అవగాహణ కల్పించాలని ఎస్పీ తెలిపారు."చైల్డ్ మ్యారేజ్ ప్రెవెన్షన్" అవగాహణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వాళ్ళ వివాహాలు చేసుకున్న ప్రోత్సహించిన అలాంటి వారిపై రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా ఉంటుందని ఎస్పీ తెలిపారు. బాలల సంరక్షణకు 24 గంటలు హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్ '1098 అందుబాటులో ఉంటుందని, దీనిపై ప్రజల్లో అవగాహణ కల్పించాలన్నారు. 18 ఏళ్ళ లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరమని, అలాంటి చర్యలకు పాల్పడే వారిపైనా కేసులు నమోదు చేయాలని ఎస్పీ ఆదేశించారు. కారా(సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ) వెబ్సైటు ప్రక్రియ ద్వారా కూడా పిల్లల్ని దత్తత తీసుకోవచని చెప్పారు. ప్రభుత్వం నుంచి దత్తత తీసుకోవడం ద్వారా తల్లిదండ్రులకు పిల్లలకు ప్రభుత్వపరంగా న్యాయం భద్రత లభిస్తాయని చెప్పారు. బయట వ్యక్తుల నుంచి దత్తత తీసుకోవడం నేరమని, అందుకుగాను లక్ష రూపాయల జరిమానా మూడు సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, %ణబొ%,సుధారాణి. స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, షీ టీం ఎస్సై, అంజద్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి, డీసీపీవో, రాంబాబు, భరోసా కోఆర్డినేటర్, శిరీష, సఖి కేంద్రం. భరోసా కేంద్రం డిసిపి యూనిట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజావళి ఉర్సు ఉత్సవాల గోడ ఫ్లెక్సీ ఆవిష్కరణ



**అమరచింత, మేజర్ న్యూస్:** ఈనెల 14 నుంచి మూడు రోజులపాటు జరిగే హజరత్ సయ్యద్ షా రాజావలి దర్గా 414వ ఉర్సు ఉత్సవాల గోడ ఫ్లెక్సీ ని మంగళవారం టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కాంగ్రెస్ కల్లు గీత విభాగం చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, అమరచింత ముస్లిం కమిటీ అధ్యక్షుడు ఆయుబ్ ఖాన్ దర్గా కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేశం నాగరాజు గౌడ్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా జరుపుకునే రాజావల్లి దర్గా ఉర్సు ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. అయూబ్ ఖాన్, దర్గా కమిటీ నాయకులు మాట్లాడుతూ ఈనెల14 వ తేదీ శుక్రవారం రాత్రి వేండి దర్గా నమూనా తో గందోత్సవం, 15 వ తేదీ శనివారం ఉర్సు ఉత్సవాలు, చాదర్ ఊరేగింపు, హైదరాబాద్ వారిచే కవ్వాలి , 16 తేది ఆదివారం భారత్ ఫాతిహా, షాద్ నగర్ వాస్తవ్యులు ఖాదర్ గోరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని కావున కులమతాలకతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి ఏడాది మాదిరిగా ఈసారి కూడా రాజా వలి దర్గా ఉర్సు ఉత్సవాలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ నిర్వాహకులు ఖాజా హుస్సేన్, రఫీ, రఫీయోద్దీన్, అబ్దుల్, కాసిం, మోహిన్, ఖదీర్, తౌఫిక్, షేక్ పాషా, అశ్వక్, అక్షర టెక్నో స్కూల్ నాగేష్, పోసిరి గారి విష్ణు, హనుమంతు నాయక్, సింగంపేట్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం పని చేసే విద్యార్థి పరిషత్‌లో అందరం భాగస్వాములు కావాలి

### - రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేష్ తేజ



**కోస్గి మేజర్ న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కొస్గి శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద మరియు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు స్థానిక వేద హైస్కూల్‌లో బహుమతులు అందజేయడం జరిగిందని. ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేష్ తేజ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక యువ శక్తితో వేగంగా నేడు అభివృద్ధి చెందుతున్నది మన భారతదేశం. కానీ మన దేశ అభివృద్ధిని చూసి ఓర్వలేక విదేశీ శక్తులు కావొచ్చు స్వదేశీ ద్రోహులు కావొచ్చు మన దేశాన్ని నేరుగా ఏదురుకోలేక దేశ యువతను మత్తుకు బానిసలుగా మలిచి దేశాన్ని వినాశనం చేయాలనే కుట్ర చేస్తున్నారని అన్నారు. దేశ సైన్యంలో చేరటంలో పోటీ పడే పంజాబ్ రాష్ట్ర యువత కూడా డ్రగ్స్ బానిసలుగా మారటం వెనక కుట్ర కోణం దాగివుందన్నారు. తెలంగాణా రాష్ట్రంలో కూడా స్కూల్ విద్యార్థుల బ్యాగుల వరకు డ్రగ్స్ రావటం చాలా ఆందోళన కరమైన విషయం అని అన్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న ఈ మత్తును వదిలించి సుధృఢ యువ శక్తిని నిర్మించటముకై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విద్యార్థులను మత్తును విడిచి మైదానాల్లో కి రావాలని పిలుపునిస్తూ ఖేలో భారత్ – క్రీడొస్తావ్ 2025 పేరిట దేశవ్యాప్తంగా క్రీడా పోటీలను నిర్వహించుతుందని అన్నారు. విద్యార్థి మిత్రులు అందరు ఆటలను మొబైల్స్ లో కాకుండా మైదానాల్లో ఆడాలని కోరారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న డ్రగ్స్ భూతాన్ని తరిమికొట్టడానికి ప్రతి విద్యార్థి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తో కలిసి రావాలని కోరారు. అందులో భాగంగా నిర్వహించుతున్న ఈ క్రీడొస్తవ్ 2025 లో విద్యార్థులు అందరు భాగస్వామ్యులై విజయవంతం చేయాలని కోరారు. తదనంతరం బిజెపి మండల అధ్యక్షులు పాలెం ప్రశాంత్ మాట్లాడుతూ విధ్యార్థులు ఇప్పటి నుంచి వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలి అని అలాగే ఈ దేశం కోసం పని చేసే విద్యార్థి పరిషత్ లో అందరూ భాగస్వాములు అవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ యూవమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బద్రీనాథ్ ఎబివిపి జిల్లా కన్వీనర్ నరేష్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేణు, వేంకటేష్, శివరాం, శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేసిన, డంపింగ్ చేసిన కఠిన చర్యలు

### - జిల్లా ఎస్పీరావుల గిరిధర్ ఐపీఎస్



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** జిల్లా పరిధిలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లా పరిధిలో ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఇక్కడ ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపు, విక్రయం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు జిల్లాలో అనుమతి లేకుండా ఇసుకను తరలించడం, అక్రమంగా నిల్వ చేయడం వంటి కార్యకలాపాలను నిరోధించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక దాడులు నిర్వహిస్తోంది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో దాడులు చేసి, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేసేవారిపై ప్రివెన్షన్ ఆఫ్ డ్యామేజ్ టు పబ్లిక్ ప్రాపర్టీ (పీడీపీపీ ) చట్టం, మైన్స్ అండ్ మినరల్స్ చట్టం (మైన్స్ అండ్ మినిరాల్స్ యాక్ట్ ) ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి ప్రభుత్వ అనుమతులున్న వారికి మాత్రమే ఇసుక రవాణా చేయడానికి , విక్రయించేందుకు హక్కు ఉందని, ఇతరులెవరైనా ఇసుక రవాణాకు పాల్పడితే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణా గురించి ప్రజలు సమాచారం అందించాలని, 100, లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 6303923200 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఇసుక అక్రమ రవాణా అక్రమ డంపింగ్ చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అక్రమ రవాణా అక్రమ డంపింగ్ చేసే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు.

## అరుదైన శస్త్ర చికిత్స చేసిన ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ





**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం చారకొండ మండలానికి చెందిన గోరేటి శివతల్లి లక్ష్మమ్మ గత కొన్ని నెలలుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ ప్రైవేటు హాస్పిటల్‌కి వెళ్లి ఆపరేషన్ చేయించుకోలేని స్థితిలో ఉన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అచ్చంపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో రెండవసారి మెగా సర్జికల్ క్యాంపును నిర్వహిస్తున్న సంగతి తెలుసుకొని మంగళవారం అచ్చంపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి లో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ విజయవంతంగా ఆపరేషన్ చేసి క్రిటికల్ కేర్ లో ఉన్నటువంటికంతిని తొలగించారు.పేద, మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్‌కి వెళ్లి వైద్యం చేసుకోలేని వారు వెంటనే అచ్చంపేట ఏరియా హాస్పిటల్ లో సంప్రదించి చికిత్స పొందాలని,ఇక్కడ చేసేటటువంటి అరుదైన గడ్డలు ఏ కార్పొరేట్ హాస్పిటల్‌లో నైనా ఆపరేషన్ చేస్తే లక్ష వేల అయ్యే ఖర్చును మన అచ్చంపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ వైద్యులు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా క్యాంపులో ఉచితంగా ఈ యొక్క ఆపరేషన్లను చేయడం జరుగుతుందని,కాబట్టి అచ్చంపేట నల్లమల్ల ప్రాంత ప్రజలు పరిసర ప్రాంత ప్రజలందరూ కూడా ఈ యొక్క మెగా సర్జికల్ క్యాంపును ఉపయోగించుకోగలరని ఆస్పత్రి వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రామాలకు మహర్దశ : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** గ్రామాలకు మహర్దశ ప్రారంభమైందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణ పథకం ద్వారా మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని ఫత్తేపూర్ నుంచి భవానీ తాండా వరకు ఒక కోటి 75 లక్షల రూపాయలతో , ఫత్తేపూర్ నుంచి వడ్డె గుడిసెలు వరకు 90 లక్షల రూపాయలతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి తాండాకు , ప్రతి గ్రామానికి రహదారులు ఏర్పాటు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి మేము పనిచేస్తున్నామని అందుకే రైతు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేశామని ఆయన గుర్తు చేశారు, రైతులకు పెట్టుబడి అందించేందుకు రైతు భరోసా అమలు చేస్తున్నామని మార్చి నెల వరకు పూర్తి స్థాయిలో రైతు భరోసా అమలు చేస్తామని ఆయన చెప్పారు. పేదలకు 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామన్నారు, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కూడా ఇస్తున్నామని ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం తప్పకుండా ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని, రానున్న నాలుగు సంవత్సరాలలో మన నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందాం అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రఘు నాయక్, లాలు నాయక్,పాండు , భాస్కర్, మీర్యా నాయక్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు శ్రీనివాస్ యాదవ్, సుధాకర్ రెడ్డి, బెజ్జుగం రాఘవేంధర్, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, చందర్, డిఇ విష్ణు పాల్గొన్నారు.

## మన్నెంకొండ జాతరకు స్పెషల్ బస్సులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణ పరిసర గ్రామాల ప్రజల కోసం నేడు రేపు మన్నెంకొండ జాతర సందర్భంగా నారాయణపేట నుండి మన్యంకొండ వరకు ప్రత్యేక బస్సులు నడపబడుతునట్లు డిపో మేనేజర్ లావణ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఈ ప్రాంత ప్రజలు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోగలరని కోరారు.

# 14,15 తేదీలలో మన మహబూబ్‌నగర్ మహానగరోత్సవం

**- శిల్పారామంలో ఉదయం 10.30 గంటల నుండి రాత్రి 8.30 గంటల వరకు నిర్వహణ**

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఈ నెల 14,15 తేదీల్లో మన మహబూబ్ నగర్ మహా నగరోత్సవం కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ పట్టణం లోని శిల్పారామం లో ఉదయం 10.30 గంటల నుండి రాత్రి 8.30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ పట్టణం లోని శిల్పారామం ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,మున్సిపల్ కమిషనర్మహేశ్వర్ రెడ్డితో కలిసి శిల్పారామం ను సందర్శించారు. ఈ నెల 14,15 తేదీలలో నిర్వహించనున్న మన మహబూబ్ నగర్. మహా నగరోత్సవం ఏర్పాట్ల పై కలెక్టర్ అధికారులతో చర్చించారు. వేదిక,స్టాల్ ల ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన తదితర ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ మున్సిపాలిటీ మహబూబ్ నగర్ కార్పొరేషన్ గా ఏర్పాటు సందర్భంగా మహబూబ్ నగర్ కార్పొరేషన్ ఆధ్వర్యం లో ఈ నెల 14,15 తేదీల్లో రెండు రోజులు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఫన్ గేమ్స్,మూవీ నైట్,మార్కెట్ స్టాల్ లు,ఫుడ్‌స్టాల్‌లు, సాంస్కృతిక, ఎంటర్టైన్మెంట్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంకు ఎంట్రీ ఉచితమని,మహబూబ్ నగర్ పట్టణం లోని పుర ప్రముఖులు, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పోలీసుల పహారా మధ్య పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రానికి సమిపన ఉన్న జయమ్మ శివారులో రైతులు తమ భూములు ఎత్తిపోతల పథకం లో పోతున్నాయని రైతులు గత వారం రోజులుగా ధర్నాలు రాస్తారోకోలు చేయండంతో నారాయణ పేట జిల్లా అధికారుల చూచనల మేరకు పెద్ద మొత్తంలో పోలిస్ పహారాలో జయమ్మ చెరువు లో లిఫ్ట్ కోసం స్థల సేకరణ కొనసాగించారు దీంతో రైతులు తమ భూములు పోతున్నాయని వాపోయారు ప్రభుత్వం మాకు ఎకరానికి 50 లక్షలు పరిహారం అదేవిధంగా ఉపాది అవకాశం కల్పించాలనరు ఈ విషయమై ప్రభుత్వం అధికారికంగా ఖచ్చితమైన హామీ ఇస్తేనే మేము పనులకు సహకరిస్తామన్నారు కార్యక్రమంలో రైతు సంఘంలా నాయకులు చుట్టూ పక్కన ఉన్న రైతులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే శ్రీహరి

**- లబ్ధిదారులకు 75 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల అందజేత**



**కృష్ణ మేజర్ న్యూస్ :** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటుచేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్ని వివిధ గ్రామాల లబ్ధిదారులకు 68 కల్యాణ లక్ష్మి,7 షాదీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు,పేద ప్రజలకు అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. త్వరలోనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లతో పాటు ,పలు పథకాలను అర్హులైన వారికి తమ ప్రభుత్వం అందజేస్తోందని తెలిపారు. ఎలాంటి అవినీతికి తావులేకుండా ప్రజాపాలనతో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి వివిధ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ,మండల అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. అర్హులైన వారికి తప్పకుండా ప్రభుత్వ పథకాలను అందించి, మక్తల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.వెంకటేష్, సీనియార్ అసిస్టెంట్ మదన్ మోహన్ రెడ్డి,ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో జానయ్య,మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, అధ్యక్షులు రాజప్ప గౌడ,మాజీ సర్పంచ్ రాధమహాదేవ్,విజయప్ప గౌడ్, సినియార్ నాయకులు పల్లె సురేష్,రవికుమార్, విజయ్ గౌడ్,లక్ష్మీనారాయణ గౌడ్,కృష్ణ మూర్తి,యూత్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, నల్లె నర్సప్ప, భీమ్సి,నాగప్ప, మహేష్,మండల నాయకులు, కార్యకర్తలు వివిధ గ్రామాల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## సల్కేలాపురం నుండి గౌరారం వరకు బీటి రోడ్డు నిర్మాణం

**- రూ 2.25 కోట్ల నిధులు మంజూరు..**

**- పనులను ప్రారంభించిన వనపర్తి, నాగర్కర్నూల్ ఎమ్మెల్యేలు మెగా రెడ్డి. రాజేష్ రెడ్డిలు**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండలం సల్కెలాపురం గ్రామం నుంచి నాగర్ కర్నూలు జిల్లా గౌరారం గ్రామానికి 2 కోట్ల 25 లక్షలతో నిర్మించే బీ టీ రోడ్డు పనులకు మంగళవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి లు శంకుస్థాపన చేశారు ఈ రోడ్డు నిర్మాణంతో రెండు జిల్లాలకు రవాణా సౌకర్యం వారు పేర్కొన్నారు కార్యక్రమంలో రెండు జిల్లాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మరికల్, ధన్వాడ, మద్దూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757